SK1 one NEWS HD
www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com
ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.
సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం
# సీమకిరణం
SEEMAKIRANAM TELUGU DAILY
ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా
జాతీయ తెలుగు దినపత్రిక
PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT
ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 827 | పేజిలు : 04, వెల రూ. 2 రూ/ | బుధవారం 17-06-2026

★సింగపూర్ పెవిలియన్, ఇన్నోవేటర్స్ అలే, గూగుల్ స్టాల్ సందర్శన

★సింగపూర్‌తో భారత్‌కు, ప్రత్యేకించి ఏపీకి మంచి సంబంధాలు ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు.

★సింగపూర్ నిర్మాత లీ క్వాన్ యూ అంటే తనకు చాలా అభిమానమని పేర్కొన్నారు.

★మూడు దశాబ్దాల క్రితం నుంచే సింగపూర్‌తో కలిసి పనిచేస్తున్నామని వివరించారు.

★ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్‌లో సింగపూర్ టౌన్ షిప్‌నే నిర్మించామని ప్రస్తావించారు.

★మంగళవారం సింగపూర్‌లో సీఐఐ పార్టనర్షిప్ సమ్మిట్-2026 బిజినెస్ రోడ్ షోకి సీఎం చంద్రబాబు హాజరయ్యారు.

★ఈ ఏడాది నవంబర్‌లో జరగనున్న పార్టనర్షిప్ సమ్మిట్ సన్నాహక సమావేశంగా సింగపూర్‌లో తొలి రోడ్ షోని సీఐఐ నిర్వహిస్తోంది.

★ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తర్వాత కొత్త రాజధాని నిర్మాణం కోసం సింగపూర్ మాస్టర్ ప్లాన్‌ని తయారు చేశామని తెలిపారు.

★ఏపీ రాజధాని అమరావతితో పాటు రాష్ట్రంలోని నగరాల అభివృద్ధి తదితర అంశాల్లో సింగపూర్ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు.

### సింగపూర్ తర్వాత పెట్టుబడులకు ఏపీనే

# ఉత్తమ గమ్యస్థానం

**అవకాశాలకు నెలవు అమరావతి**

**సరికొత్త ఆలోచనలతో రావాలని సీఎం చంద్రబాబు ఆహ్వానం**

**సింగపూర్‌లో 'వరల్డ్ సిటీస్ సమ్మిట్'లో ముఖ్యమంత్రి ప్రసంగం**




సింగపూర్‌తో భారత్‌కు, ప్రత్యేకించి ఏపీకి మంచి సంబంధాలు ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. సింగపూర్ నిర్మాత లీ క్వాన్ యూ అంటే తనకు చాలా అభిమానమని పేర్కొన్నారు. మూడు దశాబ్దాల క్రితం నుంచే సింగపూర్‌తో కలిసి పనిచేస్తున్నామని వివరించారు. మిగతా 2లో

## పవన్ కల్యాణ్ ఎందుకు సైలెంట్ అయ్యారు?




❄కూటమి ప్రభుత్వం ఈ రెండేళ్లలో సాధించింది ఏమీ లేదని వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి విమర్శించారు.

❄"రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవు. ఎమ్మెల్యేలే జనం ఇళ్లపైకి వెళ్లి దాడులు చేస్తున్నారు.

❄ప్రజలను కాపాడాల్సిన పోలీసులు ప్రజల ప్రాణాలు తీస్తున్నారు.

కూటమి ప్రభుత్వం ఈ రెండేళ్లలో సాధించింది ఏమీ లేదని వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి విమర్శించారు. తాడేపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో శ్రీకాంత్ రెడ్డి మాట్లాడారు."రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవు. మిగతా 2లో

## మరణాలకు కారణమవుతున్న వ్యాధుల్లో డయేరియా 5వ స్థానంలో ఉంది



⌘రాష్ట్రంలోని 37.53 లక్షల మంది ఐదేళ్లలోపు చిన్నారులకు ఉచితంగా 2 ఓఆర్ఎస్ ప్యాకెట్లు, 14 జింక్ మాత్రల పంపిణీ

⌘వర్షాకాల ప్రారంభాన్ని దృష్టిలో పెట్టుకుని జులై 31వ తేదీ వరకు 'స్టాప్ డయేరియా ' కార్యక్రమాలు జరగనున్నాయి.

⌘'స్టాప్ డయేరియా' కార్యక్రమం కింద రాష్ట్రంలో ఐదేళ్లలోపు ఉన్న 37,53,850 మంది చిన్నారులకు ఉచితంగా రెండు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, 14 జింక్ ట్యాబ్‌లెట్ల పంపిణీని ప్రారంభిస్తామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. మిగతా 2లో

## పేద దేశాలకు అమెరికాలో నో ఎంట్రీ

●వలసదారులపై ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

●అమెరికాలోని అక్రమ వలసదారులపై డొనాల్డ్ ట్రంప్ యంత్రాంగం తన చర్యలను మరింత తీవ్రతరం చేసింది.



అమెరికాలోని అక్రమ వలసదారులపై డొనాల్డ్ ట్రంప్ యంత్రాంగం తన చర్యలను మరింత తీవ్రతరం చేసింది. దేశ భద్రత, ఆర్థిక ప్రయోజనాలే ధ్యేయంగా ఇప్పటికే వేల సంఖ్యలో మిగతా 2లో

## ఇరాన్ అణుబాంబును అడ్డుకుంటాం

●ఇరాన్ డీల్‌ను తిరస్కరించిన ఇజ్రాయెల్

●ఒప్పందాలతో తమకు సంబంధం లేదని స్పష్టీకరణ

●లెబనాన్ నుంచి సైన్యం కదలదన్న ఇజ్రాయెల్

●సరిహద్దుల్లో కొనసాగుతున్న భీకర దాడులు



అమెరికా, ఇరాన్ దేశాల మధ్య కుదిరిన చారిత్రాత్మక దౌత్యపరమైన శాంతి ఒప్పందంపై ఇజ్రాయెల్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. పశ్చిమ ఆసియాలో యుద్ధ వాతావరణాన్ని మిగతా 2లో

## జాబ్స్ కాదు.. ఏఐతో ఇంకా చాలా పోవచ్చు: సత్య నాదెళ్ల

●కృత్రిమ మేధ (ఏఐ) మనుషుల ఉద్యోగాలను తినేస్తుందనే భయాలు ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా చర్చకు దారితీస్తున్నాయి. అయితే మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల మరింత ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



కృత్రిమ మేధ (ఏఐ) మనుషుల ఉద్యోగాలను తినేస్తుందనే భయాలు ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా చర్చకు దారితీస్తున్నాయి. అయితే మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల మరింత ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏఐ వల్ల సృష్టించే విలువ, సంపద, జ్ఞానం అన్నీ కొద్ది కంపెనీల చేతుల్లోనే కేంద్రీకృతమైతే మిగతా 2లో

### జూన్ 29న షైనింగ్ స్టార్స్,

# జులైలో మెగా పీటీఎం నిర్వహణ

**జులై మూడో వారంలో 'తల్లికి వందనం'..**

●బీసీలపై గొడ్డలి పార్టీ కక్షగట్టింది.. మంత్రి లోకేశ్ ధ్వజం

●వచ్చే నెలలో 'తల్లికి వందనం' పథకం అమలుకు చర్యలు

●ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెంచాలని మంత్రి లోకేష్ ఆదేశం

●వివిధ 'సెట్'లను సకాలంలో నిర్వహించాలని ఉన్నత విద్యాశాఖకు సూచన



వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలపై గొడ్డలి పార్టీ కక్షగట్టిందని ధ్వజమెత్తారు. ఈరోజు(మంగళవారం) అమరావతి మిగతా 2లో

## రాహుల్ గాంధీకి రాజకీయ పరిణతి లేదు..



కాంగ్రెస్‌పై డీఎంకే ఘాటు విమర్శలు

మురసోలి పత్రికలో విమర్శలు

ప్రతిపక్షాల ఐక్యతపై రాహుల్ మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా

ఆయన వల్లే ఇండియా కూటమి దెబ్బతింటోందని వ్యాఖ్య

ఒకప్పుడు మిత్రపక్షంగా కలిసి నడిచిన కాంగ్రెస్‌పై డీఎంకే తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. మిగతా 2లో

### ఏదోరకంగా వైయస్సార్‌సీపీ ఓట్లు

# తొలగించేందుకు చంద్రబాబు కుట్ర

**'సర్'పై అత్యంత అప్రమత్తంగా ఉండాలి: వైఎస్ జగన్**

●ఈ నాలుగు వారాలు అత్యంత కీలకం

●నియోజకవర్గ కో-ఆర్డినేటర్లు రోజూ సమీక్ష చేయాలి

●అధికార దుర్వినియోగంతో ఓట్లు తీసివేసేందుకు ప్రయత్నం

●ప్రతి బూత్‌కు 50 వైయస్సార్‌సీపీ ఓట్లు తీసేయాలని చంద్రబాబు లక్ష్యంగా పెట్టుకున్నారు

●నియోజకవర్గ కో-ఆర్డినేటర్లు దీన్ని అడ్డుకోవాలి, ప్రతి ఓటునూ కాపాడుకోవాలి



పార్టీ సీనియర్ నాయకులతో వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భేటీ అయ్యారు. 'సర్' జరుగుతున్న తీరు, అక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ.. మిగతా 2లో

## రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్ట్ పూర్తి చేయాలి




❖సీమ ప్రాజెక్టులపై చంద్రబాబు తీవ్ర నిర్లక్ష్యం

❖అమరావతి కోసం రాయలసీమ భవిష్యత్‌ను ప్రశ్నార్థకం చేస్తున్నారు

❖త్వరలోనే గ్రేటర్ రాయలసీమలో పెండింగ్ ప్రాజెక్టుల సందర్శన

గ్రేటర్ రాయలసీమ ప్రజల నీటి అవసరాలు గుర్తించి ఇప్పటికైనా రాయలసీమ లిఫ్ట ఇరిగేషన్ ప్రాజెక్టును తక్షణమే పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని మిగతా 2లో

➤కూటమి నేతలు సంయమనంతో స్పందించాలని హితవు

➤జనసేన 'జాయినింగ్స్ కమిటీ'ని ఏర్పాటు చేసిన పవన్ కల్యాణ్

➤పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా పవన్ కీలక నిర్ణయం

➤14 మంది సభ్యులతో 'జాయినింగ్స్ కమిటీ' ఏర్పాటు

➤విద్యావంతులు, సామాజికవేత్తలు, తటస్థులను పార్టీలోకి ఆహ్వానించడమే లక్ష్యం

➤సీఆర్ పాటిల్ తో పవన్ కల్యాణ్ భేటీ

➤రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో నీటి కొరత తీరలేదని చెప్పిన పవన్

➤నదీ జలాల స్వచ్ఛతపై దృష్టి పెట్టాలని అధికారులకు సూచన

### విధానాలను విమర్శించండి..

# వ్యక్తులను కాదు

**కేంద్ర జలశక్తి మంత్రితో పవన్ భేటీ.. 'సూరత్ నమూనా'పై కీలక చర్చ!**

**మహిళల దుస్తులు, రూపంపై వ్యాఖ్యలు అవమానకరం**

**రాజకీయ విమర్శలు విధానాలపై మాత్రమే ఉండాలి**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఢిల్లీ పర్యటనలో బిజీగా ఉన్నారు. ఈరోజు ఆయన కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రాష్ట్రంలోని తాగునీటి ఎద్దడి, కలుషితమవుతున్న నదుల పరిరక్షణ, జల్ జీవన్ మిషన్ అమలు వంటి కీలక అంశాలపై ఇరువురు నేతలు సుదీర్ఘంగా చర్చించారు. మిగతా 2లో



## నాటి ప్రభుత్వ అండతోనే అమర్నాథ్ హంతకులకు త్వరగా బెయిల్; స్పెషల్ కోర్టు ద్వారా నిందితులకు శిక్ష పడేలా చేస్తాం




▶▶బాపట్ల జిల్లా రేపల్లె నియోజకవర్గం, చెరుకుపల్లి మండలం, ఉప్పాలవారిపాలెం గ్రామంలో అమర్నాథ్ గౌడ్ 3వ వర్ధంతి కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పాల్గొన్నారు

▶▶మంత్రి అనగాని అమర్నాథ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

బాపట్ల జిల్లా రేపల్లె నియోజకవర్గం, చెరుకుపల్లి మండలం, ఉప్పాలవారిపాలెం గ్రామంలో మిగతా 2లో

## పేద దేశాలకు అమెరికాలో నో ఎంట్రీ

అక్రమ వలసదారులను గుర్తించి, వారి స్వదేశాలకు డిపోర్ట్ (తిప్పి పంపడం) చేసింది. ఈ నేపథ్యంలో వలసలపై తన దూకుడును పెంచిన అధ్యక్షుడు ట్రంప్, మరోసారి అంతర్జాతీయ వలస విధానాలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఇతర దేశాల నుంచి భారీగా ప్రజలు అమెరికాకు తరలిరావడం వల్ల దేశ భవిష్యత్తు, ఆర్థిక ముఖచిత్రం పూర్తిగా దెబ్బతింటుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పేద దేశాల నుంచి పెద్దఎత్తున ప్రజలు అమెరికాకు వస్తే, ఇక్కడి వనరులపై భారం పడి భవిష్యత్తులో అమెరికా కూడా పేద దేశంగా మారే ప్రమాదం ఉందంటూ ట్రంప్ హెచ్చరించారు. పరిస్థితి చేతులు దాటిపోకముందే కఠిన నిర్ణయాలు తీసుకోవాలని, వలసలను పూర్తిగా అరికట్టడం ద్వారానే 'అమెరికాను మళ్లీ గొప్ప దేశంగా మార్చడం'సాధ్యమవుతుందని ఆయన తన సోషల్ మీడియా ప్లాట్ఫామ్ 'ట్రూత్ సోషల్' వేదికగా స్పష్టం చేశారు. మరోవైపు, నైపుణ్యం కలిగిన విదేశీ ఐటీ నిపుణులకు ఇచ్చే హెచ్-1బీ వీసాల విషయంలోనూ ట్రంప్ యంత్రాంగం కఠిన వైఖరిని అవలంబిస్తోంది.

## ఇరాన్ అణుబాంబును అడ్డుకుంటాం

ముగించడానికి వాషింగ్టన్-టెహ్రాన్‌ల మధ్య కుదిరిన ఫ్రేమ్‌వర్క్ ఒప్పందాన్ని ముక్తకంఠంతో వ్యతిరేకిస్తూ.. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు సోమవారం అత్యంత ఘాటైన ప్రకటన చేశారు. "అమెరికాకు, ఇరాన్‌కు మధ్య ఒప్పందం కుదిరినా, కుదరకపోయినా.. ఇరాన్ అణ్వాయుధాన్ని సాధించడాన్ని ఇజ్రాయెల్ ఎప్పటికీ అంగీకరించదు" అని ఆయన ఖరాఖండీగా తేల్చి చెప్పారు. జూన్ 20 (శుక్రవారం)న జెనీవా వేదికగా అమెరికా-ఇరాన్ దేశాలు అధికారిక శాంతి పత్రాలపై సంతకాలు చేయడానికి సిద్ధమవుతున్న తరుణంలో నెతన్యాహు చేసిన ఈ వ్యాఖ్యలు అంతర్జాతీయంగా కలకలం సృష్టిస్తున్నాయి. ఈ మధ్యంతర ఒప్పందంలో తక్షణ కాల్పుల విరమణ, హర్మూజ్ జలసంధి పునఃప్రారంభంతో పాటు.. ఇరాన్ అణు పరిమితులపై రాబోయే 60 రోజుల్లో చర్చలు జరపాలని అమెరికా భావిస్తోంది. అయితే, ఇరాన్ అణు సామర్థ్యాలను పూర్తిగా నిర్వీర్యం చేయడంలో ఈ ఒప్పందం విఫలమైందని ఇజ్రాయెల్ రక్షణ వర్గాలు భావిస్తున్నాయి.

### జాబ్స్ కాదు.. ఏఐతో ఇంకా చాలా పోవచ్చు: సత్య నాదెళ్ల

ఏం జరుగుతుందో చెబుతూ ఆయన తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఉద్యోగాలు పోవడమే కాదు.. అంతకు మించిన ముప్పు పొంచి ఉందని అంటున్నారాయన. ఏఐ వల్ల వచ్చే లాభాలు, జ్ఞానం, వ్యాపార విలువ అంతా కొద్ది కంపెనీల చేతుల్లోనే కేంద్రీకృతమవడం అసలు ముప్పని సత్య నాదెళ్ల హెచ్చరిస్తున్నారు. సామాజిక మాధ్యమం ఎక్స్‌లో చేసిన సుదీర్ఘ పోస్టులో నాదెళ్ల.. ఏఐ విప్లవాన్ని కేవలం మరో సాంకేతిక మార్పుగా చూడకూడదన్నారు. అలా జరిగితే మిగతా సంస్థలు తమ సొంత పరిజ్ఞానం, అనుభవం, పోటీపడే సామర్థ్యాన్ని కోల్పోయి పూర్తిగా వాటిపైనే ఆధారపడాల్సి వచ్చే ప్రమాదం ఉందని అంటున్నారు. గతంలో డిజిటల్ టూల్స్ ఉద్యోగుల ఉత్పాదకతను పెంచడానికి మాత్రమే ఉపయోగపడేవని.. కానీ ఇప్పుడు మనుషులు, ఏఐ వ్యవస్థలు పరస్పరం నేర్చుకునే కొత్త దశలోకి ప్రపంచం అడుగుపెడుతోందని వివరించారు. దీనిని ఆయన "కాగ్నిటివ్ లూప్"గా అభివర్ణించారు. భవిష్యత్తులో సంస్థల విజయాన్ని నిర్ణయించేది కేవలం డబ్బు లేదంటే యంత్రాలో కాదని నాదెళ్ల అభిప్రాయపడ్డారు. ఉద్యోగుల అనుభవం, ఆలోచనా శక్తి, నిర్ణయ సామర్థ్యం, సృజనాత్మకత ఎంత ముఖ్యమో.. ఏఐ ఆధారంగా సంస్థలు సొంతంగా అభివృద్ధి చేసుకునే సామర్థ్యాలు కూడా అంతే ముఖ్యమని చెప్పారు. అయితే ఈ రెండింటిలోనూ మనిషే కేంద్రబిందువుగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ఏఐ ఎంత అభివృద్ధి చెందినా.. లక్ష్యాలను నిర్దేశించడం, కొత్త ఆలోచనలను సృష్టించడం, విభిన్న రంగాల మధ్య సంబంధాలను గుర్తించడం వంటి అంశాల్లో మనుషుల పాత్ర కీలకంగానే ఉంటుందని పేర్కొన్నారు. అయితే నాదెళ్ల ఆందోళన ఏఐ వల్ల ఉద్యోగాలు పోతాయన్నది కాదు.

## పవన్ కల్యాణ్ ఎందుకు సైలెంట్ అయ్యారు?

ఎమ్మెల్యేలే జనం ఇళ్లపైకి వెళ్లి దాడులు చేస్తున్నారు. ప్రజలను కాపాడాల్సిన పోలీసులు ప్రజల ప్రాణాలు తీస్తున్నారు. అధికార పార్టీ నేతల చెప్పుచేతుల్లో పోలీసులు పని చేయటం సిగ్గుచేటు. ఎమ్మెల్యే చింతలపూడి ప్రభాకర్ రౌడీయిజం చేయటం దుర్మార్గం. ఇలాంటివి జరుగుతుంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎందుకు చర్యలు తీసుకోలేదు? పైగా బాధితుడి మీదే కేసు పెడతారా? ప్రశ్నిస్తాననే పవన్ కల్యాణ్ ఎందుకు సైలెంట్ అయ్యారు? రాష్ట్రంలో దారుణాలు జరుగుతుంటే ఢిల్లీ వెళ్లి మీటింగులు పెట్టటం సిగ్గుచేటు. రేవంత్ రెడ్డి మంచోడట, కాంగ్రెస్ అంతుచూస్తాడట. లాలూచీలకు అలవాటు పడిన పవన్ ఇంతకంటే ఇంకేం మాట్లాడుతారు? విజయవాడకు చెందిన సాయికృష్ణను పోలీసులు లాకప్ లో చంపేశారు. అతన్ని వెతుకుతున్నామంటూ కోర్టును తప్పుదోవ పట్టిస్తున్నారు. వ్యవస్థలను ఇంతగా దిగజార్చుతారా? హోంమంత్రి అనిత ఒక మహిళ అయి ఉండి మహిళలకు రక్షణ కల్పించలేరా? పసిపిల్లలు తప్పి పోయినా తెలుసుకునే పరిస్థితి లేదు. నియంత దేశాల్లో కూడా ఇలాంటి పోకడలు లేవు" అని శ్రీకాంత్ రెడ్డి చెప్పారు.

## మరణాలకు కారణమవుతున్న వ్యాధుల్లో డయేరియా 5వ స్థానంలో ఉంది

వర్షాకాల ప్రారంభాన్ని దృష్టిలో పెట్టుకుని జులై 31వ తేదీ వరకు 'స్టాప్ డయేరియా ' కార్యక్రమాలు జరగనున్నాయి. 'స్టాప్ డయేరియా' కార్యక్రమం కింద రాష్ట్రంలో ఐదేళ్లలోపు ఉన్న 37,53,850 మంది చిన్నారులకు ఉచితంగా రెండు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, 14 జింక్ ట్యాబ్లెట్ల పంపిణీని మంగళవారం నుంచి ప్రారంభిస్తామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఇదే సమయంలో అవగాహన కార్యక్రమాలను కూడా ప్రారంభిస్తామని చెప్పారు. చిన్నారులు ఉండే ఇళ్లకు, అంగన్వాడీ కేంద్రాలకు ఎ. ఎన్. ఎం.లు, ఆశాలు వెళ్లి ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్ మాత్రలు ఇస్తారని మంత్రి నేడొక ప్రకటనలో తెలిపారు. డయేరియా లక్షణాలతో వచ్చిన వారికి కూడా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్ మాత్రలు ఇచ్చేందుకు అన్నిరకాల ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఏర్పాట్లు చేశామన్నారు. రాష్ట్రంలోని 37,53,850 మంది చిన్నారులకు కలిపి 95,37,141 ఓఆర్ఎస్ ప్యాకెట్లు, 5,25,53,908 జింక్ మాత్రలు ఇవ్వనున్నారు. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఇచ్చిన మార్గదర్శకాలు అనుసరించి, రాష్ట్ర ప్రభుత్వం 'స్టాప్ డయేరియా' కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళిక సిద్ధంచేసింది. భారతదేశంలో అత్యధిక మరణాలకు కారణమవుతున్న వ్యాధుల్లో డయేరియా 5వ స్థానంలో ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ తాజా నివేదిక పేర్కొంది. తాజా జాతీయ ఆరోగ్య కుటుంబ సర్వే-6 ప్రకారం ఐదేళ్లలోపు ఉన్న చిన్నారుల్లో డయేరియా కేసుల శాతం 7.2%(ఎన్ఎఫ్ హెచ్ఎస్-5) నుంచి 4.8%కు తగ్గింది. గ్రామీణ స్థాయిలో అవగాహన, పారిశుద్ధ్య కార్యక్రమాలు, తాగునీటి సదుపాయాల విస్తరణ ఇందుకు దోహదపడింది. జులై 31వ తేదీ వరకు జరిగే కార్యక్రమాల్లో తల్లి పాల ప్రాధాన్యం, సబ్బుతో చేతులు కడుక్కోవడం, సురక్షిత తాగునీరు వినియోగం, పరిశుభ్ర ఆహారం అందించడం వంటి అంశాలపై వైద్య, ఆరోగ్య శాఖ అవగాహన కల్పించనుంది.

### నాటి ప్రభుత్వ అండతోనే అమర్నాథ్ హంతకులకు త్వరగా బెయిల్; స్పెషల్ కోర్టు ద్వారా నిందితులకు శిక్ష పడేలా చేస్తాం

అమర్నాథ్ గౌడ్ 3వ వర్ధంతి కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని అమర్నాథ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి గతంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ, బాధిత కుటుంబానికి కోసం నిర్మించనున్న నూతన గృహానికి ఆయన శంకుస్థాపన చేశారు. అమర్నాథ్ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, అన్ని వసతులతో కూడిన సురక్షితమైన నివాసాన్ని తమ వంతు బాధ్యతగా పూర్తి చేసి ఇస్తామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అనంతరం మంత్రి గారు మీడియాతో మాట్లాడుతూ, జూన్ 16 అనేది రేపల్లె ప్రాంత ప్రజలకే కాకుండా, సమాజంలో మానవతా విలువలు ఉన్న ప్రతి ఒక్కరికీ అత్యంత హృదయవిదారకమైన రోజు అని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నపిల్లవాడు తెల్లవారుజామున ట్యూషన్‌కు వెళ్తుండగా, కొన్ని అరాచక శక్తులు పెట్రోల్ పోసి దారుణంగా ప్రాణాలు తీసిన ఘటనను ఎవరూ మరువలేరన్నారు. ఆ నాడు అంబులెన్స్‌లో బాధితుడిని తీసుకువెళ్తున్న సమయంలో వాళ్ళ మామయ్య తనకు చేసిన వీడియో కాల్ ఇప్పటికీ తన కళ్లముందే కదలాడుతోందని మంత్రి గుర్తుచేసుకున్నారు. వ్యవహరిస్తామని మంత్రి అనగాని సత్యప్రసాద్ హామీ ఇచ్చారు.

## రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్ట్ పూర్తి చేయాలి

వైఎస్సార్‌సీపీ రాయలసీమ నాయకులు డిమాండ్ చేశారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం పార్టీ రాయలసీమ లిఫ్ట్ సాధన కమిటీ సమావేశం నిర్వహించారు. కమిటీ కన్వీ నర్ సాకే శైలజానాథ్, సభ్యులైన పార్టీ స్టేట్ కో--ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు అనంత వెంకట్రామిరెడ్డి, కందుల నాగార్జునరెడ్డి, కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఎస్వీ మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం వివరాలను శైలజానాథ్ మీడియాకు వెల్లడించారు. "రూ.1000 కోట్లు ఖర్చు చేస్తే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తవుతుందని తెలిసినా, సీఎం చంద్రబాబు స్వార్థంతో ఆ ప్రాజెక్టును పక్కన పెట్టడం హేయం. అమరావతి కోసం రాయలసీమ భవిష్యత్తును చంద్రబాబు ప్రశ్నార్థకం చేస్తున్నారు. సీఎం నిర్లక్ష్యం కారణంగా తెలంగాణ, కర్ణాటకలో అక్రమ ప్రాజెక్టులు నిరి?మస్తూ కృష్ణా నీటిని తరలించుకుపోతున్నారు. మాయమాటలతో గ్రేటర్ రాయలసీమ ప్రజలను వంచనకు గురి చేస్తున్నారు. ఎగువ రాష్ట్రాల్లో కృష్ణా నదిపై అక్రమ ప్రాజెక్టుల వల్ల రాయలసీమ ఎడారిగా మారుతుందని గగ్గోలు పెడుతున్నా పట్టించుకోవడం లేదు. తెలంగాణలో అక్రమ ప్రాజెక్టుల ద్వారా రోజూ 7 టీఎంసీల నీటిని తరలిస్తున్నారు. కర్ణాటకలో అప్పర్ భద్ర, ఆల్మట్టి ప్రాజెక్టులు పూర్తయితే కనీసం 130 టీఎంసీల నీరు ఆగిపోయే ప్రమాదం ఉంది. ఈ పరిస్థితుల్లో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేస్తే రాయలసీమ నీటి ఇబ్బందులకు పరిష్కారం చూపినట్టవుతుందని ఎన్నోసార్లు ప్రభుత్వానికి విన్నవించాం. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలోనే దాదాపు రూ.1000 కోట్లతో 90 శాతం పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులు పూర్తి చేయాలని గ్రేటర్ రాయలసీమ పరిధిలోని ఆరు జిల్లాల్లో సమావేశాలు నిర్వహించి ప్రభుత్వానికి వివరించాం. కానీ వైఎస్ జగన్‌కు మంచి పేరొస్తుందనే అక్కసుతో రెండేళ్లుగా రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని పక్కన పెట్టేశారు.

# సింగపూర్ తర్వాత పెట్టుబడులకు ఏపీనే ఉత్తమ గమ్యస్థానం

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్‌లో సింగపూర్ టౌన్ షిప్‌నే నిర్మించామని ప్రస్తావించారు. మంగళవారం సింగపూర్‌లో సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్-2026 బిజినెస్ రోడ్ షోకి సీఎం చంద్రబాబు హాజరయ్యారు. ఈ ఏడాది నవంబర్‌లో జరగనున్న పార్టనర్‌షిప్ సమ్మిట్ సన్నాహక సమావేశంగా సింగపూర్‌లో తొలి రోడ్ షోని సీఐఐ నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తర్వాత కొత్త రాజధాని నిర్మాణం కోసం సింగపూర్ మాస్టర్ ప్లాన్‌ని తయారు చేశామని తెలిపారు. బ్లూ, గ్రీన్ రాజధానిగా అమరావతి నిర్మాణం కోసం ఓ అద్భుతమైన బృహత్ ప్రణాళికను సింగపూర్ రూపొందించిందని వెల్లడించారు.

సింగపూర్ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నాం..

ఏపీ రాజధాని అమరావతితో పాటు రాష్ట్రంలోని నగరాల అభివృద్ధి తదితర అంశాల్లో సింగపూర్ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. సింగపూర్ తర్వాత పెట్టుబడులు పెట్టాలనుకుంటే ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ ప్రాంతమని స్పష్టం చేశారు. సింగపూర్ తర్వాత రెండో నివాసంగా అమరావతిని, ఏపీని మార్చుకోమని పారిశ్రామిక వేత్తలకు పిలుపునిచ్చారు. ఏపీలో భూమి, అనుమతులను వేగంగా జారీ చేస్తున్నామని తెలిపారు. ప్రపంచ దిగ్గజ స్టీల్ కంపెనీ ఆర్సెలార్ మిట్టల్‌కు అన్ని అనుమతులు వేగంగా ఇచ్చామని చెప్పుకొచ్చారు. 2028 నాటికి ఆర్సెలార్ మిట్టల్ ఉత్పత్తి కూడా ప్రారంభించి ఏపీ నుంచి ఎగుమతులు చేస్తుందని తెలిపారు. అలాగే గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటవుతుందని.. వారికి గ్రీన్ ఎనర్జీని సరఫరా చేయాలని నిర్ణయించామని పేర్కొన్నారు.

ఆపరేషనల్ స్కిల్ యూనివర్శిటిని ఏర్పాటు చేస్తున్నాం..

పెట్టుబడులు వచ్చిన మరుక్షణం నుంచే పరిశ్రమలు ప్రారంభించేలా ఓ నిర్దిష్టమైన కాలవ్యవధిని నిర్ణయిస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. గూగుల్‌తో పాటు దాదాపు 10 గిగావాట్ల సామర్థ్యం ఉన్న డేటా సెంటర్లను వివిధ కంపెనీలు ఏర్పాటు చేయబోతున్నాయని ప్రస్తావించారు. ఎల్జీ ఎలక్ట్రానిక్స్ కూడా రూ.7 వేల కోట్లతో శ్రీసిటీలో గృహోపకరణాల తయారీ యూనిట్‌ను ప్రారంభిస్తోందని తెలిపారు. ఏపీలో అమలవుతున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు ఇవి ప్రత్యక్ష ఉదాహరణలని చెప్పుకొచ్చారు. నైపుణ్యం ఉన్న మానవ వనరులను తయారు చేసేందుకు ఆపరేషనల్ స్కిల్ యూనివర్శిటీని కూడా ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. పనిచేస్తూనే నైపుణ్యాలు, ఉన్నత విద్యార్హతలను సాధించేలా ఈ ఆపరేషనల్ యూనివర్శిటీలు ఉపయోగపడుతాయని తెలిపారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా టెక్నాలజీ విస్తృతి పెరిగిందని.. దీని ఆధారంగానే నిర్ణయాలు ఉంటున్నాయని చెప్పుకొచ్చారు. ఏపీలోనూ అదే తరహాలో డేటా డ్రివెన్ నిర్ణయాలను తీసుకుని పౌరసేవల్ని అందిస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అంతర్జాతీయ మౌలిక వసతులతో నిర్మిస్తున్న రాజధాని అమరావతిలో అవకాశాలను అందిపుచ్చుకునేందుకు సరికొత్త ఆలోచనలతో రావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెట్టుబడిదారులను ఆహ్వానించారు. సింగపూర్‌లో రెండవ రోజు పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి 'వరల్డ్ సిటీస్ సమ్మిట్' లీడర్ షిప్ ప్లీనరీ-2లో పాల్గొని 'కెన్ స్మార్ట్ సిటీస్ లవ్ హ్యూమన్స్' అనే అంశంపై ప్రసంగించారు. అమరావతిని నాలెడ్జ్ సిటీగా తీర్చిదిద్దుతున్నామని... జాతీయ, అంతర్జాతీయ విద్యాసంస్థలు వస్తున్నాయని సీఎం చెప్పారు. క్వాంటం కంప్యూటింగ్ హబ్, డిజిటల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ వంటివి అమరావతికి ప్రత్యేకత తీసుకువస్తాయని వివరించారు. అమరావతిని ప్రజా రాజధానిగా, ప్రపంచంలోనే అత్యుత్తమ నగరంగా నిర్మితమవుతోందని స్పష్టం చేశారు. ఈక్విటీ, నేచర్, ఆపర్చ్యునిటీ, లివబుల్ సిటీగా అమరావతి ఉంటుందన్నారు. 21 కి.మీ. కృష్ణానది పొడవునా వాటర్ ఫ్రంట్ నగరంగా అమరావతి రూపుదిద్దుకుంటోందని..., అలాగే ఇన్నర్ - ఔటర్ రింగ్ రోడ్లు, ఐకానిక్ బ్రిడ్జిలతో అద్భుతంగా నిలుస్తుందని చెప్పారు. స్పోర్ట్స్, ఫైనాన్సియల్, నాలెడ్జ్, జస్టిస్, టూరిజం, హెల్త్, మీడియా వంటి థీమ్ లతో అమరావతిని నిర్మిస్తున్నామని సీఎం తెలిపారు. సైక్లింగ్, వాకింగ్ ట్రాక్, గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్, అండర్ గ్రౌండ్ యుటిలిటీస్, గ్రీన్ ఎనర్జీ, నెట్ జీరో లక్ష్యంగా రాజధాని నిర్మాణం జరుగుతోందన్నారు. ప్రపంచంలో మరెక్కడా లేనివిధంగా ఒకే ఒక్క పిలుపుతో రాజధాని నిర్మాణం కోసం రైతులు 35 వేల ఎకరాలను అప్పగిస్తే... వాటిని అభివృద్ధి చేసి కొంత భాగాన్ని రైతులకు తిరిగి ప్లాట్లుగా ఇచ్చామని వివరించారు. 25 ఏళ్ల క్రితం తాను ఐటీ గురించి మాట్లాడానని... ఐటీ భవిష్యత్‌ను ఆరోజే ఊహించి ఫస్ట్ మూవర్ అడ్వాంటేజ్ తీసుకోవడంతో... ఇవాళ తెలుగువాళ్లు తలసరి ఆదాయంలో అందరికన్నా ముందున్నారని సీఎం అన్నారు. ఇప్పుడు ఏఐ గురించి ఆలోచన చేస్తున్నామన్నారు. నాడు తాను నిర్మించిన సైబరాబాద్... నేడు తెలంగాణకు ప్రధాన ఆదాయ వనరుగా మారిందన్నారు. సైబరాబాద్‌లో నాడు ఎకరం రూ.2 లక్షలు ఉంటే... నేడు ఎకరం రూ.200 కోట్లకు పెరిగిందన్నారు. అభివృద్ధి జరిగితే సంపద సృష్టి సాధ్యమవుతుందని చెప్పేందుకు సైబరాబాద్ నిదర్శనమని సీఎం వ్యాఖ్యానించారు. రాష్ట్ర విభజనతో మరోసారి కొత్త నగరాన్ని నిర్మించే అవకాశం తనకు లభించిందన్నారు. ప్రసంగం అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సింగపూర్ ఇన్నోవేషన్, టెక్నాలజీ ప్రదర్శన స్టాల్స్‌ను సందర్శించారు. సింగపూర్ పెవిలియన్‌లో ఏర్పాటు చేసిన అత్యాధునిక పట్టణాభివృద్ధి నమూనాలను సీఎం ఆసక్తిగా తిలకించారు. ఇన్నోవేటర్స్ అలేలో స్టార్టప్‌ల ఆవిష్కరణలను, గూగుల్ స్టాల్‌ను పరిశీలించారు. టెక్నాలజీ ఆధారిత పాలనలో సింగపూర్ అనుభవాలను తెలుసుకున్నారు. సూచించారు. వ్యవసాయ శాఖలో సాంకేతికతను మరింతగా పెంచుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఏఐని మరింతగా వినియోగించాలని నిర్దేశించారు. అగ్రికల్చర్ యూనివర్సిటీని నోడల్ ఏజెన్సీగా పెట్టుకొని సాంకేతికతను పెంచుకోవాలని సూచించారు. సీడ్స్ నుంచి కొనుగోలు వరకు వ్యవసాయ శాఖ, సివిల్ సప్లయిస్, అగ్రికల్చర్ యూనివర్సిటీ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మార్క్‌ఫెడ్ నష్టాలను తగ్గించుకునే ప్రయత్నాలు చేయాలని పేర్కొన్నారు. ఆయిల్ ఫెడ్‌ను బలోపేతం చేసుకోవాలని తెలిపారు. అన్ని వ్యవసాయ మందులకు సంబంధించి ఓ యాప్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. యాప్ ద్వారా బుక్ చేసుకునే యూరియాను రైతు వేదిక ద్వారా పంపిణీ చేయాలని అన్నారు. జిల్లా అదనపు కలెక్టర్‌కు యూరియా పంపిణీ బాధ్యతను అప్పగించాలని ఆదేశించారు. యూరియా, ఇతర ఎరువుల కేటాయింపులపై ఎప్పటికప్పుడూ కేంద్రప్రభుత్వానికి లేఖలు రాయాలని ఆదేశించారు. రామగుండం ఎరువుల కర్మాగారంలో ఉత్పత్తి అయిన ఎరువులు మొత్తం తెలంగాణకే ఇచ్చేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని సీఎం సూచించారు.

# విధానాలను విమర్శించండి.. వ్యక్తులను కాదు

ఏపీలోని కొన్ని ప్రాంతాల్లో ఇంకా నీటి కొరత తీరలేదని పవన్ కల్యాణ్ కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలకు స్థిరమైన తాగునీటి సరఫరా అందించడానికి గుజరాత్‌లోని 'సూరత్ నమూనా'ను అధ్యయనం చేయాలని అధికారులకు పవన్ సూచించారు. సూరత్‌లో పారిశ్రామిక వ్యర్థ జలాలను శుద్ధి చేసి మళ్లీ ఎలా విజయవంతంగా వినియోగిస్తున్నారో, అదే విధానాన్ని ఆంధ్రప్రదేశ్‌లో కూడా అమలు చేసే అవకాశాలను పరిశీలించాలని అన్నారు. గోదావరి పుష్కరాలు సమీపిస్తున్న నేపథ్యంలో నదీ జలాల స్వచ్ఛతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పవన్ స్పష్టం చేశారు. పారిశ్రామిక కాలుష్యం వల్ల ఏపీలోని నదులు, జలవనరులు దారుణంగా దెబ్బతింటున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పరిశ్రమలు వదిలే వ్యర్థాల వల్ల నదులు కలుషితం కాకుండా 'జీరో లిక్విడ్ డిశ్చార్జ్' విధానాన్ని కఠినంగా అమలు చేయాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనితపై మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ చేసిన 'మేకప్' వ్యాఖ్యలను ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్రంగా ఖండించారు. మహిళల దుస్తులు, రూపురేఖలపై వ్యాఖ్యానించడం వారిని అవమానపరచడమేనని స్పష్టం చేశారు. రాజకీయ విమర్శలు విధానాలపై ఉండాలే తప్ప వ్యక్తిగత అంశాలపై కాదన్నారు. సోషల్ మీడియా వేదికగా స్పందించిన పవన్ కల్యాణ్ మహిళల గురించి మాట్లాడేటప్పుడు ప్రజాప్రతినిధులు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అనితను లక్ష్యంగా చేసుకున్న వ్యాఖ్యలు మహిళలందరినీ కించపరిచినట్లేనని పేర్కొన్నారు. ప్రజా జీవితంలో ఉన్నవారి మాటలను సమాజం నిశితంగా గమనిస్తుందని గుర్తు చేశారు. రాజకీయాల్లో విమర్శలు, ప్రతి విమర్శలు సహజమేనని, అయితే అవి విధానాలకు మాత్రమే పరిమితం కావాలని పవన్ అన్నారు. ఏదైనా విధానం నచ్చకపోతే దానిపై విమర్శలు చేయాలని, వ్యక్తిగత దూషణలు సరైన పద్ధతి కాదని చెప్పారు. వైఎస్సార్‌సీపీ నేతల వ్యాఖ్యలు రాజకీయ సంస్కృతికి విరుద్ధమని అభిప్రాయపడ్డారు. అలాగే అధికార కూటమి నేతలకు కూడా పవన్ సూచనలు చేశారు. ప్రతిపక్షాల వ్యాఖ్యలకు స్పందించే సమయంలో సంయమనంతో వ్యవహరించాలని, అసభ్య భాషకు తావివ్వకుండా ప్రజలు మెచ్చే రీతిలో గట్టిగా బదులివ్వాలని సూచించారు. ప్రత్యర్థి పార్టీ ఉపయోగించే భాషను కూటమి నేతలు అనుసరించాల్సిన అవసరం లేదన్నారు. జనసేన పార్టీ సంస్థాగత వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా ఆ పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. విద్యావంతులు, సామాజికవేత్తలు, తటస్థులను పార్టీలోకి ఆహ్వానించే దిశగా కీలక ప్రకటన చేశారు. 14 మంది సభ్యులతో కూడిన 'జాయినింగ్స్ కమిటీ'ని ఏర్పాటు చేస్తూ అధికారిక ప్రకటన విడుదల చేశారు. ఈ కమిటీలో జనసేన ప్రజాప్రతినిధులు, సీనియర్ నేతలకు స్థానం కల్పించారు. ఎమ్మెల్యేలు బొలిశెట్టి శ్రీనివాస్, వంశీకృష్ణ శ్రీనివాస్, పంతం నానాజీ, ఎంపీ లింగమనేని రమేష్, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కిలారి రోశయ్య, సామినేని ఉదయభాను కమిటీ సభ్యులుగా ఉన్నారు. ఇతర సభ్యులుగా పార్టీ సీనియర్ నేతలు కొటికలపూడి చినబాబు, డా. హరిప్రసాద్, డా. పెదపూడి విజయ్ కుమార్, కొరికాన రవికుమార్, వంపూరు గంగులయ్య, టి.సి. వరుణ్, ఆరణి మదన్‌లను నియమించారు. పవన్ తన ఢిల్లీ పర్యటన ముగిసిన అనంతరం ఈ కమిటీ సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, చేరికల విధానాలు, విధివిధానాలపై స్పష్టమైన దిశానిర్దేశం చేయనున్నారు. ఈ కమిటీ ఆంధ్రప్రదేశ్‌లోని చేరికలను పర్యవేక్షిస్తుందని పార్టీ వర్గాలు తెలిపాయి. అంతేకాకుండా, ఏపీ తరహాలోనే త్వరలో తెలంగాణలో కూడా ప్రత్యేక 'జాయినింగ్స్ కమిటీ'ని ఏర్పాటు చేసేందుకు జనసేన సన్నాహాలు చేస్తోంది. పొన్నం ప్రభాకర్ నాకు ఛాలెంజ్ విసురుతున్నారు.. మేము కొన్నదే రూ.650 కోట్లకు కొంటే రూ.2000 కోట్ల స్కామ్ ఎక్కడి నుండి వచ్చిందని అంటున్నారు. మీ డిపార్టుమెంట్లో మంత్రులుగా ఉండి అసలు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితిలో ఉన్నారు. యూనిఫాంలు, టైల కోసం రూ. 1200 కోట్ల టెండర్ పిలిస్తే, ఉప్పులు, పప్పులు, చికెన్ కోసం రూ.800 కోట్ల టెండర్ పిలిచారు.. రెండు కలిపితే రూ.2000 కోట్లన్నారు. టెండర్లు పిలిచిన విషయం ఈ మంత్రులకు తెలియకపోతే మీరు ఏం పాలన చేస్తున్నారో నాకు అర్థం కావడం లేదని అన్నారు.

# జూన్ 29న షైనింగ్ స్టార్స్, జులైలో మెగా పీటీఎం నిర్వహణ

వేదికగా మీడియాతో మంత్రి లోకేశ్ మాట్లాడారు. తన అక్కను గొడ్డలి పార్టీ నేతలు వేధిస్తుంటే ప్రశ్నించినందుకు జూన్ 15, 2023న బడికి వెళ్తున్న 15ఏళ్ల బీసీ బాలుడు అమర్నాథ్ గౌడ్‌ను దారుణంగా కొట్టి, కట్టేసి సజీవ దహనం చేశారని మండిపడ్డారు. నాడు గొడ్డలి పార్టీ నిందితులను రక్షించేందుకు ప్రయత్నించిందని మంత్రి లోకేశ్ ఆగ్రహించారు. అన్యాయంగా అమర్‌నాథ్ గౌడ్‌ని చంపేశారని.. ఆయన మృతిచెంది మూడేళ్లు అవుతోందని తెలిపారు. జగన్ హయాంలో బీసీలకు అన్యాయం జరిగిందని ఫైర్ అయ్యారు. వైసీపీ హయాంలో బీసీలపై కక్షపూరిత చర్యలకు పాల్పడ్డారని దుయ్యబట్టారు. బీసీలు అంటే జగన్‌కు ఎంత కక్షో అమర్నాథ్ గౌడ్ సజీవదహనం నిరూపించిందని పేర్కొన్నారు. గొడ్డలి పార్టీ వల్ల అన్నివిధాలా నష్టపోయిన అమర్నాథ్ గౌడ్ కుటుంబానికి అండగా ఉంటామని మంత్రి నారా లోకేశ్ భరోసా కల్పించారు. రాష్ట్ర విద్యావ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేసి, విద్యార్థులకు నాణ్యమైన భవిష్యత్తును అందించే దిశగా ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా, విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ విద్యాశాఖ అధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల తల్లులకు ఆర్థిక సాయం అందించే 'తల్లికి వందనం' పథకాన్ని జులై మూడో వారంలో అమలు చేసేందుకు సిద్ధం కావాలని అధికారులను ఆదేశించారు. దీంతో పాటు, పాఠశాల విద్య నుంచి ఉన్నత విద్య వరకు పలు కీలక అంశాలపై మంత్రి దిశానిర్దేశం చేశారు. ఉండవల్లిలోని తన నివాసంలో పాఠశాల, ఉన్నత విద్యాశాఖల అధికారులతో మంత్రి సుదీర్ఘంగా సమీక్షించారు. 'తల్లికి వందనం' పథకం అమలుపై ప్రధానంగా చర్చించారు. తల్లుల ఆధార్ వెరిఫికేషన్ ప్రక్రియ దాదాపుగా పూర్తయిందని, జులై మూడో వారంలో పథకాన్ని అమలు చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అధికారులు మంత్రికి వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలను పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని లోకేశ్ స్పష్టం చేశారు. విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసేందుకు జూన్ 29న 'షైనింగ్ స్టార్స్' కార్యక్రమం, తల్లిదండ్రులను భాగస్వాములను చేసేందుకు జులై మూడో వారంలో 'మెగా పీటీఎం' నిర్వహించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. మిగులు ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియపైనా చర్చించారు. పాఠశాల విద్యపై సమీక్ష అనంతరం, ఉన్నత విద్యారంగంపై మంత్రి లోకేశ్ దృష్టి సారించారు. రాష్ట్రంలో నిర్వహించే ఎప్‌సెట్, పాలిసెట్, ఆర్‌సెట్ వంటి 12 రకాల ఉమ్మడి ప్రవేశ పరీక్ష (సెట్)ల నిర్వహణలో ఎలాంటి జాప్యం జరగకూడదని గట్టిగా ఆదేశించారు. సాధ్యమైనంత త్వరగా నోటిఫికేషన్లు విడుదల చేసి, నిర్ణీత గడువులోగా అడ్మిషన్ల ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. జాతీయ స్థాయి పరీక్షలు, పొరుగు రాష్ట్రాల సెట్ల తేదీలను దృష్టిలో ఉంచుకుని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా షెడ్యూల్ ఖరారు చేయాలని స్పష్టం చేశారు.

# ఏదోరకంగా వైయస్సార్‌సీపీ ఓట్లు తొలగించేందుకు చంద్రబాబు కుట్ర

సర్‌పై అత్యంత అప్రమత్తంగా ఉండాలని.. ఈ నాలుగు వారాలు అత్యంత కీలకమన్నారు. నియోజకవర్గ కో-ఆర్డినేటర్లు రోజూ సమీక్ష చేయాలన్న వైఎస్ జగన్.. ఏదో రకంగా వైఎస్సార్‌సీపీ ఓట్లు తొలగించేందుకు చంద్రబాబు కుట్ర చేస్తున్నారన్నారు. "అధికార దుర్వినియోగంతో ఓట్లు తీసివేసేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ప్రతి బూత్‌కు 50 వైయస్సార్‌సీపీ ఓట్లు తీసేయాలని చంద్రబాబు లక్ష్యంగా పెట్టుకున్నారు. నియోజకవర్గ కో-ఆర్డినేటర్లు దీన్ని అడ్డుకోవాలి. ప్రతి ఓటునూ కాపాడుకోవాలి. 'సర్'పై నియోజకవర్గాల్లోని కో-ఆర్డినేటర్లు, రీజనల్ ఇన్‌ఛార్జిలు అత్యంత అప్రమత్తంగా ఉండాలి. 'సర్' ప్రక్రియ జరుగుతున్న తీరుపై ప్రతిరోజూ సమీక్ష చేయాలి. ఎక్కడైనా తప్పులు జరుగుతున్నాయని తెలిస్తే వెంటనే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయలి.. అప్పటికీ సమస్య పరిష్కారంకాకపోతే వెంటనే పార్టీ కేంద్ర కార్యాలయం దృష్టికి తీసుకు రావాలి. సర్ విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం వద్దు. సర్ ప్రక్రియలో ఒక్కసారి ఓటు తొలగించిన తర్వాత దాన్ని తిరిగి చేర్పించాలంటే అత్యంత కష్టమవుతుంది. ప్రతి నియోకవర్గ సమన్వయకర్త దీన్ని దృష్టిలో పెట్టుకోవాలి. గిమ్మిక్కులతో ఓట్లు తొలగించే తప్పుడు పనుల్లో చంద్రబాబు ఆరితేరిన వ్యక్తి. క్షేత్రస్థాయిలో జరుగుతున్న 'సర్' ప్రక్రియపై ప్రతి అంశంలోనూ అప్రమత్తత అవసరం. నిరంతరం సమీక్షలు నిర్వహించాలి" అని వైఎస్ జగన్ సూచించారు. ఓట్ల ప్రత్యేక సమగ్ర సవరణ ( సర్)పై నియోజకవర్గాల్లోని కో-ఆర్డినేటర్లు, రీజనల్ ఇన్‌ఛార్జిలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని వైయస్సార్ సీపీ అధ్యక్షుడు వైయస్.జగన్మోహన్‌రెడ్డి ఆదేశించారు. సర్ ప్రక్రియ జరుగుతున్న తీరుపై ప్రతిరోజూ సమీక్ష చేయాలని, ఎక్కడైనా తప్పులు జరుగుతున్నాయని తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయలని, అప్పటికీ సమస్య పరిష్కారంకాకపోతే వెంటనే పార్టీ కేంద్ర కార్యాలయం దృష్టికి తీసుకు రావాలన్నారు. వచ్చే నాలుగు వారాలు అత్యంత కీలకమని, సర్ విషయంలో ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం వద్దన్నారు. సర్ ప్రక్రియలో ఒక్కసారి ఓటు తొలగించిన తర్వాత దాన్ని తిరిగి చేర్పించాలంటే అత్యంత కష్టమవుతుందన్నారు. ప్రతి నియోకవర్గ సమన్వయకర్త దీన్ని దృష్టిలో పెట్టుకోవాలన్నారు. మంగళవారం తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో పార్టీ సీనియర్ నాయకులతో శ్రీ జగన్ సమావేశమయ్యారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న చంద్రబాబు, తన అధికార దుర్వినియోగంతో ఏదోరకంగా వైయస్సార్‌సీపీకి చెందిన ఓట్లను తొలగించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, బూత్‌కు కనీసంగా 50 ఓట్లు తొలగించాలని చూస్తున్నారన్నారు. గిమ్మిక్కులతో ఓట్లు తొలగించే తప్పుడు పనుల్లో చంద్రబాబు ఆరితేరిన వ్యక్తని, వైయస్సార్‌సీపీ కోఆర్డినేటర్లు, బూత్‌లెవల్ ఏజెంట్లు దీన్ని అడ్డుకోవాలని, ప్రతి ఓటునూ కాపాడుకోవాలన్నారు.

# రాహుల్ గాంధీకి రాజకీయ పరిణతి లేదు..

ప్రతిపక్ష ఐక్యత గురించి మాట్లాడే రాహుల్ గాంధీనే దాన్ని దెబ్బతీశారని ఆరోపించింది. డీఎంకే అధికారిక పత్రిక 'మురసోలి' సంపాదకీయంతో పాటు పార్టీ ఐటీ విభాగం కూడా రాహుల్‌పై ఘాటు విమర్శలు గుప్పించింది. రాజకీయంగా కష్టకాలంలో కాంగ్రెస్‌ను భుజాన మోసి నిలబెట్టామని, పరిస్థితులు కాస్త మారగానే ఆ పార్టీ తమను వదిలేసిందని డీఎంకే ఐటీ విభాగం సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. చివర్లో రాహుల్ గాంధీని 'ఓ పెద్ద జోక్'గా అభివర్ణించింది. ప్రతిపక్షాల ఐక్యత గురించి రాహుల్ చేస్తున్న వ్యాఖ్యలు విడ్డూరంగా ఉన్నాయని మురసోలి సంపాదకీయంలో పేర్కొంది. వివిధ రాష్ట్రాల్లో ప్రతిపక్ష కూటమిలో చీలికలకు కారణమైన వ్యక్తే ఇప్పుడు ఐక్యతపై ఉపన్యాసాలు ఇస్తున్నారని వ్యాఖ్యానించింది. ముఖ్యంగా కేరళలో వామపక్షాలపై రాహుల్ చేసిన విమర్శలను ప్రస్తావిస్తూ, మిత్రపక్షాలనే లక్ష్యంగా చేసుకోవడం కాంగ్రెస్‌కు అలవాటైందని ఆరోపించింది .తమిళనాడులో జరిగిన రాజకీయ పరిణామాలను కూడా సంపాదకీయంలో ప్రస్తావించింది. డీఎంకే కూటమిలో పోటీ చేసి గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తర్వాత విజయ్ నేతృత్వంలోని టీవీకే ప్రభుత్వంలో చేరడం వెనుక కాంగ్రెస్ అధిష్ఠానం సమ్మతి ఉందని ఆరోపించింది. ఇలాంటి చర్యల తర్వాత కూడా రాహుల్ గాంధీ ప్రతిపక్ష పార్టీలకు ఐక్యతపై హామీలు ఇవ్వడం విశ్వసనీయంగా కనిపించడం లేదని వ్యాఖ్యానించింది. ప్రతిపక్ష కూటమిలో ప్రస్తుతం కనిపిస్తున్న విభేదాలకు ప్రధాన కారణం కాంగ్రెస్ వైఖరేనని మురసోలి ఆరోపించింది. రాహుల్ గాంధీ రాజకీయ అపరిపక్వత, స్థిరమైన వ్యూహం లేకపోవడమే ఇండియా కూటమిలో సమస్యలకు దారితీసిందని విమర్శించింది. అయితే డీఎంకే ఆరోపణలను కాంగ్రెస్ వర్గాలు ఖండించాయి. తమిళనాడులో ప్రజల తీర్పును గౌరవించే నిర్ణయాలు తీసుకున్నామని, డీఎంకే లేదా ఇండియా కూటమిని బలహీనపరిచే చర్యలు చేపట్టలేదని వివరించాయి. వారి వైద్య చరిత్రను పూర్తి స్థాయిలో డిజిటలైజ్ చేసినట్లు పేర్కొన్నారు. ఓపీ సేవల నుంచి స్పెషలిస్ట్ వైద్య సేవల వరకు అనేక సంస్కరణలు అమలు చేశామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో సాంప్రదాయ వైద్య విధానాల నుంచి 'ప్రెడిక్టివ్ హెల్త్‌కేర్' విధానంలోకి అడుగుపెట్టామని మంత్రి చెప్పారు. అంటే.. వ్యాధి వచ్చాక వైద్యం చేయడం కంటే, అది రాకముందే గుర్తించేలా వ్యవస్థను మార్చామన్నారు. ప్రజల వద్దకే నేరుగా వెళ్లి 45 రకాల వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నామని, దీనివల్ల వ్యాధులను ముందే గుర్తించి అవసరమైన మందులు పంపిణీ చేస్తున్నామని వివరించారు. అలాగే టెలిమెడిసిన్ ద్వారా రోగుల సందేహాలకు నిపుణులైన వైద్యులతో సమాధానాలు ఇప్పిస్తున్నట్లు తెలిపారు .ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుతున్న మెరుగైన సేవల వల్ల ప్రభుత్వ వైద్యంపై ప్రజల్లో నమ్మకం, సంతృప్తి పెరిగాయని.. అందుకే ఆసుపత్రులకు వచ్చే రోగుల సంఖ్య గణనీయంగా పెరిగిందని సత్యకుమార్ అన్నారు. తమ ప్రభుత్వ పనితీరుకు ఆసుపత్రుల్లోని గణాంకాలే నిదర్శనమని చెప్పారు. 'స్వర్ణాంధ్ర-2047' లక్ష్య సాధనలో 'ఆరోగ్యాంధ్రప్రదేశ్' అత్యంత కీలక పాత్ర పోషిస్తోందని చెబుతూ.. ఈ మార్పునకు సహకరించిన వైద్య సిబ్బందికి, అధికారులకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. హాజరు కాకపోవడంపై బండి సంజయ్ అసంతృప్తి వ్యక్తం చేశారు.

# డోన్ లో వాటర్ గ్రిడ్‌కు విద్యుత్ సరఫరా ప్రారంభం

## -తాగునీటి సమస్య పరిష్కారానికి మరో కీలక అడుగు ఎమ్మెల్యే కోట్ల





డోన్ టౌన్, జూన్ 16,(సీమ కిరణం న్యూస్): డోన్ పట్టణ ప్రజలకు నాణ్యమైన తాగునీటిని అందించే లక్ష్యంతో చేపట్టిన వాటర్ గ్రిడ్ ప్రాజెక్టులో భాగంగా, డోన్ కొండపైన ఏర్పాటు చేసిన 630 ఖవాా ట్రాన్స్‌ఫార్మర్ యార్డ్ మరియు 1200 ఖూ క్లియర్ వాటర్ పంప్ హౌస్‌కు విద్యుత్ సరఫరాను ఈ రోజు మంగళవారం డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, డోన్ పట్టణంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగిన మౌలిక వసతులు కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. వాటర్ గ్రిడ్‌కు విద్యుత్ సరఫరా ప్రారంభం కావడంతో ప్రాజెక్టు పనులు మరింత వేగవంతం అవుతాయని, భవిష్యత్తులో డోన్ ప్రజలకు మెరుగైన తాగునీటి సేవలు అందుబాటులోకి వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# 2 ఏళ్ల నమ్మకం అభివృద్ధి సంక్షేమం"

## విజయోత్సవ సభ డోన్ లో ఘనంగా నిర్వహణ





డోన్ టౌన్, జూన్ 16,(సీమ కిరణం న్యూస్): ప్రజల ఆశీస్సులతో ఏర్పడిన కూటమి ప్రభుత్వం విజయవంతంగా రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా డోన్ పట్టణంలోని సాయి ఫంక్షన్ హాల్‌లో "2 ఏళ్ల నమ్మకం – అభివృద్ధి – సంక్షేమం" విజయోత్సవ సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా అభివృద్ధి మరియు సంక్షేమాన్ని సమన్వయం చేస్తూ ముందుకు సాగుతోందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మౌలిక సదుపాయాల అభివృద్ధి, విద్య, వైద్యం, తాగునీరు, రహదారులు, మహిళా సాధికారత, యువత ఉపాధి వంటి రంగాలకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకురావడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. డోన్ నియోజకవర్గ అభివృద్ధికి కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలు, పారిశుధ్య పనులు, సంక్షేమ కార్యక్రమాల అమలులో విశేష పురోగతి సాధించామని తెలిపారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి డోన్ నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే వెల్లడించారు. ప్రభుత్వంపై విశ్వాసం ఉంచి సహకరిస్తున్న ప్రజలకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేస్తూ, అభివృద్ధి మరియు సంక్షేమ ఫలాలు ప్రతి కుటుంబానికి చేరేలా నిరంతరం పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు కోట్ల రాఘవేంద్ర రెడ్డి ,డోన్ నియోజకవర్గ అబ్జర్వర్ గోవర్ధన్ రెడ్డి ,ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు, వివిధ విభాగాల ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# సంక్షేమ పాఠశాలలు , వసతి గృహాలు

# పచ్చదనంతో కళకళ లాడాలి

### సంక్షేమ పాఠశాలలు , వసతి గృహాలను నెట్ జీరో హెల్తీ క్యాంపస్ లుగా తీర్చిదిద్దడానికి పనులు వేగవంతం చేయండి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి





కర్నూలు (సీమ కిరణం న్యూస్): జూన్ 16 :- జిల్లాలోని సంక్షేమ పాఠశాలలు మరియు వసతి గృహాలను నెట్ జీరో హెల్తీ క్యాంపస్ లుగా తీర్చిదిద్దడానికి పనులు వేగవంతం గా సాధించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి అధికారులను ఆదేశించారు మంగళవారం కలెక్టరేట్ లో సంక్షేమ పాఠశాలలు , మున్సిపాలిటీ , డ్వామా , రూరల్ వాటర్ సప్లై , డీపీవో , నెట్ జీరో మొదలగు అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి సమావేశం నిర్వహించి సంక్షేమ పాఠశాలలు , వసతి గృహాలను నెట్ జీరో హెల్తీ క్యాంపస్ లుగా తీర్చిదిద్దడానికి పనులు వేగవంతం చేయడానికి వెంటనే పనులు ప్రారంభించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ.... సంక్షేమ పాఠశాలలు వసతి గృహాలను హెల్తీ క్యాంపస్ లుగా తీర్చిదిద్దడం లో భాగంగా అల్ట్రా హైడెన్సిటీ మొక్కలు నాటడానికి గుర్తించిన 10 స్కూళ్లలో వెంటనే పనులు ప్రారంభించి పూర్తిస్థాయిలో మొక్కలు నాటే చర్యలు తీసుకోవాలని , అలాగే రైన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్లు ఎక్కువమంది సిబ్బందిని ఏర్పాటు చేసుకుని వెంటనే 10 రోజు ల లో ఏర్పాటు చేయాలని అందుకు సంబంధించిన కార్యాచరణ వెంటనే పూర్తి చేయాలని డ్వామా పిడి నరసింహారెడ్డిని ఆదేశించారు. సంక్షేమ వసతి గృహాల అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ... పాఠశాలలు , వసతి గృహాలు పచ్చదనంతో కళకళలాడాలని ఆహ్లాదకరమైన వాతావరణం కలిగి ఉండాలని అప్పుడే విద్యార్థులకు ప్రశాంతమైన వాతావరణం లభిస్తుందని వారు చదువుపై శ్రద్ధ పెట్టగలరని అటువంటి వాతావరణం విద్యార్థులకు అందించే చర్యలు కోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలలో ఉన్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చి పరిష్కరించుకోవాలని వాటర్ హార్వెస్టింగ్ పిట్ లు , కిచెన్ వేస్ట్ పిట్ లు , కిచెన్ గార్డెన్ మొదలగునవి ఏర్పాటు చేయటానికి అనుకూలమైన ప్రదేశాలు చూపించి పనులు చేయటానికి సంబంధిత అధికారులతో సహకరించి పనులు పూర్తి చేసే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ పిట్ ల వలన ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అన్ని జాగ్రత్త లు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా లోని అన్ని సంక్షేమ పాఠశాలలు , సంక్షేమ వసతి గృహాలలో ఉన్న స్థలం మేరకు తప్పక మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కర్నూలు జిల్లా నేలకు మరియు వాతావరణము కి అనుకూలమైన మొక్కలు తెప్పించి త్వరగా నాటే కార్యక్రమాలు జరిపించాలని నెట్ జీరో కోఆర్డినేటర్లకు సూచించారుఈ సమావేశానికి డ్వామా పీడీ నర్సింహారెడ్డి, సోషల్ వెల్ఫేర్ అధికారి రాధిక , ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సురేష్ ,ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్ , కర్నూలు మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు , అడిషనల్ కమిషనర్ కృష్ణ , డిపిఓ భాస్కర్ , పబ్లిక్ హెల్త్ ఇంజనీర్, మహాత్మ జ్యోతిబాపూలే మరియు అంబేద్కర్ గురుకుల వసతి గృహాల కోఆర్డినేటర్లు , నెట్ జీరో డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ కళ్యాణ్ మరియు సంబందించిన సిబ్బంది పాల్గొన్నారు.




# 18న పారిశుధ్య కార్మికులతో 'యోగాంంధ్ర'

### నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు

కర్నూలు (సీమ కిరణం న్యూస్): జూన్ 16 : ఈ నెల 18న ఎస్‌ఏపి క్యాంపు వద్ద నగరపాలక పారిశుధ్య కార్మికులకు యోగాంధ్ర కార్యక్రమం జరుపనున్నట్లు నగర పాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. మంగళవారం ఆయన ఎస్‌ఏపి క్యాంపులో ఏర్పాట్లపై అధికారులతో కలిసి పరిశీలించారు. ఉదయం 6 గంటలకు కార్యక్రమాన్ని నిర్వహించడం, ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరవుతున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా కప్పల్ నగర్, అశోక్ నగర్, వై.జంక్షన్, వీకర్ సెక్షన్ కాలనీ తదితర ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పరిశీలించారు. అనంతరం పరిమళ నగర్‌లోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో డియస్‌పి మాహబూబ్ బాష, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం.రఘు, ఎస్ఈ రమణమూర్తి, ఎంఈ గిరిరాజ్, డిఈఈ శ్రీనివాసన్, ఏఈ వైష్ణవి, ఖాసిం, శానిటేషన్ సూపర్వైజర్ రమేష్, ఇంస్పెక్టర్లు ఆలీం బాష, మునిస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# జె ఈ ఈ అడ్వాన్స్ లో డోన్ నారాయణ స్కూల్ విద్యార్థినీ ప్రతిభ



డోన్ టౌన్, జూన్ 16,(సీమ కిరణం న్యూస్): డోన్ పట్టణంలోని నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో చదివిన తెలికి మధులత జేఈఈ అడ్వాన్స్ లో 334 ఆలిండియా ర్యాంకుతో పాటు ఐఐటి మద్రాసులో సీటు దక్కించుకుంది. ఈ ఘనత సాధించిన విద్యార్థికి డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మద్రి రమణ, నారాయణ విద్యా సంస్థల క్లస్టర్ ప్రిన్సిపల్ అన్వర్ భాష , నారాయణ స్కూల్ ప్రిన్సిపల్ నాగరాజు , డీన్ రఫీ మరియు విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆహ్వానం లేక జనసేన నాయకులు అసంతృప్తి





ప్యాపిలి జూన్ 16 (సీమ కిరణం న్యూస్) : కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన విజయోత్సవ కార్యక్రమాలకు తమకు సరైన ప్రాధాన్యం ఇవ్వలేదని, కనీసం ఆహ్వానం కూడా అందలేదని జనసేన ప్యాపిలి మండల నాయకుడు కిష్టపాడు చంద్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమాల నిర్వహణలో స్థానిక జనసేన నాయకులు, కార్యకర్తలను విస్మరించడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటులో జనసేన పార్టీ కీలక పాత్ర పోషించినప్పటికీ, విజయోత్సవ కార్యక్రమాల్లో తమను పక్కన పెట్టడం బాధాకరమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇటువంటి కార్యక్రమాల నిర్వహణలో కూటమిలోని అన్ని భాగస్వామ్య పార్టీలకు సమాన ప్రాధాన్యం కల్పించాలని ఆయన కోరారు. కార్యకర్తల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని కూటమి నాయకత్వం స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సునీల్, మధునాయుడు, రమేష్, రామాంజీ, కలచట్ల రామకృష్ణ, జలదుర్గం హనీఫ్, జక్కసానికుంట్ల జయరాం, నేరేడు చర్ల మహేష్, మామిళ్లపల్లె పవన్ తదితరులు పాల్గొన్నారు.

# డోన్ లో 29,30, వార్డులలో వైసిపి ఓటర్ల వెరిఫికేషన్




డోన్ టౌన్, జూన్ 16,(సీమ కిరణం న్యూస్): రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాబోయే స్థానిక ఎన్నికల దృశ్యం కొత్తగా ప్రవేశపెట్టిన సర్ ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకొనిరాష్ట్ర మాజీ ఆర్థిక శాఖ మంత్రివర్యులు బుగ్గన రాజేంద్రనాథరెడ్డి నేతృత్వంలో డోన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బుగ్గన అర్జున్ అమర్నాథ్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణం లోని 29 30 వార్డు సంబంధించి 99 సర్ ఓటు వెరిఫికేషన్ కార్యక్రమం లో భాగంగా ఓటర్ మహాశయులకు ఇమినేషన్ ఫామ్ ప్రతి ఓటర్ ప్రతి కుటుంబానికి అందజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో 99 బూత్ లెవెల్ ఏజెంట్ వడ్డే రంగస్వామి 16వ సచివాలయ 99 బి ఎల్ ఓ మంజుల మేడం ఆధ్వర్యంలో అప్లికేషన్ ఇవ్వడం జరిగింది కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో ఫామ్ 6 ఫామ్ 7 ఫామ్ 8 అప్లై చేయబడి ప్రతి ఒక్క ఓటర్ వెరిఫికేషన్ చేయడం జరుగుతుంది డబల్ ఓటు యొక్క వ్యక్తి డెత్ అయినవారికి ఫామ్ 7 ఇవ్వడం జరుగుతుంది మార్పులు చేర్పులు షిఫ్టింగ్ తదితర ప్రక్రియ కోసం ఫామ్8 ఇవ్వడం జరుగుతుంది కొత్తగా అప్లికేషన్ చేయబోయే ఓటర్ ఫామ్ 6 ఇవ్వడం జరిగింది.

# ఏసీబీ వలలో వెల్దుర్తి పంచాయతీ సెక్రటరీ

### రూ.40 వేల లంచం తీసుకుంటూ పట్టుబడ్డ లక్ష్మీనాథ్



వెల్దుర్తి, జూన్ 16 (సీమకిరణం న్యూస్): వెల్దుర్తి గ్రామ పంచాయతీ సెక్రటరీ లక్ష్మీనాథ్ రూ.40 వేల లంచం తీసుకుంటుండగా అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారని కర్నూలు ఏసీబీ డీఎస్పీ సోమన్న తెలిపారు .మంగళ వారం వెల్దుర్తిలోని నేషనల్ హైవే సమీపంలో ఫిర్యాదుదారుడి నుంచి రూ.40 వేల లంచం స్వీకరిస్తున్న సమయంలో ఏసీబీ అధికారులు ఉచ్చుపన్ని నిందితుడిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కర్నూలు ఏసీబీ డీఎస్పీ సోమన్న ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ట్రాప్ ఆపరేషన్‌లో పంచాయతీ సెక్రటరీ లక్ష్మీనాథ్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. అనంతరం నిందితుడిపై అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు. లంచాలు డిమాండ్ చేసే ప్రభుత్వ ఉద్యోగులపై ప్రజలు నిర్భయంగా ఏసీబీని ఆశ్రయించాలని డీఎస్పీ సోమన్న సూచించారు.

# మద్యం అధిక ధరలు అమ్మి సంపద సృష్టిస్తున్న కూటమి. గౌని ప్రతాప్





రాయదుర్గం (సీమ కిరణం న్యూస్):జూన్ 16 : సంపద సృష్టిస్తామని చెప్పి అమలు గాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వంలో, ఆ సంపద మొత్తం కూటమి నాయకులే సృష్టించు కుంటు న్నారన్న విషయం తేటతెల్లమవు తోంది,మద్య పాన ప్రియుల దగ్గర అధిక డబ్బు వసూలు చేయడం అఫీషియల్ అయిపోయింది, ఓటుకు నోట్లు ఇచ్చి ఎలాగైనా గెలుస్తామనే ధీమాతో ఉన్న కూటమి నాయకులకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో దిమ్మతిరిగే సమాధానం ఇవ్వాలని రాయదుర్గం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా పిలుపునిస్తున్నాను. భవన నిర్మాణ కార్మికులు కానీ, దినసరి వేతనానికి పనిచేసే కూలీలు కానీ కార్మికుల కానీ,బడుగు బలహీన వర్గాల ప్రజలు కానీ, ఉదయం నుంచి సాయంత్రం వరకు కష్టపడితే వారికి వచ్చే కొంత సొమ్ములో తమ బాధల్ని కష్టాల్ని మరువాలని మద్యం దుకాణానికి వెళ్లి వారు తీసుకునే ప్రతి ఒక్క బాటిల్ పైన 10 నుంచి 15 రూపాయలు అధికంగా వసూలు చేస్తున్న అక్రమ మరియు సక్రమ మద్యం దుకాణాల పైన వెనువెంటనే చర్యలు తీసుకోవాలని చెప్పి నేను డిమాండ్ చేస్తే నాపై లేనిపోని బాండాలు వేస్తూ మౌఖిక దాడి చేస్తూ నన్నే బెదిరించే దూరంలో మాట్లాడించారు కాలవ శ్రీనివాసులు శాసనసభ్యులు గారికి నేను ఒకటే అడుగుతున్న మీకు కమిషన్లు దక్కకపోతే మీరు కమిషన్ల శ్రీనివాసులు కాకపోతే ఎందుకు అధిక ధరలకు అమ్ముతున్న మధ్యాన్ని మీరు కంట్రోల్ చేయట్లేదు? ఎందుకు మీరు నియమించిన అధికారులు మద్యం బాబుల మద్యపాన ప్రియుల జేబులు కొల్లగొడుతుంటే చోద్యం చూస్తూ ఊరుకున్నారు?? ఒక్కో బాటిల్ పైన పది రూపాయలు అంటే కనీసం ప్రతినెల ఒక్కొక్క మద్యపాన ప్రియుడు 20 బాటిల్ కొంటున్నాడంటే నెలకు రెండు వందల రూపాయలు దోపిడీ జరుగుతోంది, మరి గత 20 నెలల్లో ఒక్కొక్క మద్యపాన ప్రియుని వద్ద మీరు అక్రమంగా వసూలు చేసిన మొత్తం నాలుగు వేల నుంచి ఎనిమిది వేల రూపాయలపై మాటే.మద్యం అక్రమ ధరలకు అమ్ముతున్నారన్న విషయం ఆధారాలతో సహా ఎక్సైజ్ శాఖకు సమర్పించాం మీడియా ద్వారా సోషల్ మీడియా ద్వారా కూడా మేము తెలిపిన ఇప్పటిదాకా చర్యలు తీసుకోకుండా మీనమేషాలు లెక్కేస్తున్న ఎక్సైజ్ అధికారుల పైన, అందుకు కొమ్ము కాస్తున్న కూటమినేతల పైన కూడా రాష్ట్ర ఎక్సైజ్ మంత్రికి గానీ ముఖ్యమంత్రి కి గాని మేము ఫిర్యాదు చేయడానికి వెనుకాడబోమని హెచ్చరిస్తున్నాము.

# గూడు చెదిరింది గుండె పగిలింది



మూసీ ప్రక్షాళన పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన చర్యలు ఆ నది ఒడ్డున నివసిస్తున్న వేల మంది బడుగు జీవుల గుండెల్లో గుబులు పుట్టిస్తున్నవి. గత్యంతరం లేని అట్టడుగువర్గాల ప్రజలు, ఇండ్లలో పాచి పనులు, చిత్తు కాగితాలు ఏరుకునేవాళ్లు, పూలమ్ముకునేవారు, పారిశుద్ధ్య కార్మికులు, వీధి వ్యాపారులు తదితరులు ఎక్కువగా మూసీ ఒడ్డున నివసిస్తున్నారు. అత్యంత అపరిశుభ్రమైన, దుర్గంధభరితమైన పరిసరాల్లో వారు ఉంటున్నారు. పైసా పైసా కూడబెట్టుకున్న తమ కష్టార్జితంతో చిన్నపాటి స్థలాన్ని కొనుగోలు చేసి అందులో రేకుల షెడ్డు నిర్మించుకుని గత 30-40 ఏండ్లుగా అక్కడే బతుకుతున్నారు. ప్రభుత్వానికి అన్నిరకాల పన్నులు కడుతున్నప్పటికీ, కనీస మౌలిక వసతులకు కూడా నోచుకోని నిరుపేదల గూళ్లను రాత్రికిరాత్రే కూల్చివేయడం బాధాకరం. ఒకప్పటి తాగునీటి వనరైన మూసీ నది కాలుష్య కాసారంగా మారడానికి ఉమ్మడి ప్రభుత్వాల నిర్లక్ష్యమే కారణం. ఇండ్లు, పరిశ్రమలు, ఆసుపత్రుల నుంచి విడుదలయ్యే వ్యర్థాలు, రసాయనాలు యథేచ్ఛగా మూసీలో కలుస్తున్నా నాటి పాలకులు పట్టించుకోలేదు. అందుకే మూసీ మురికికూపంగా మారింది. వికారాబాద్ జిల్లా అనంతగిరి కొండల్లోంచి మూసీ, దామగుండం అడవుల్లో నుంచి ఈసా, కొండకోనల్లో నుంచి పారే చిన్నచిన్న వాగులు, వంకలు ఏకమై మూసీ నదిగా రూపాంతరం చెందాయి. హైదరాబాద్‌లో మురికికూపంలా కనిపించే మూసీ నది రంగారెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నది. 240 కిలోమీటర్లు ప్రయాణించే ఈ నది నల్లగొండ జిల్లాలోని వాడపల్లిలో కృష్ణా నదిలో కలుస్తుంది. మూసీ నీటితో పండించే కూరగాయలు, పండ్లు, ఆహారధాన్యాలు కూడా విషపూరిత రసాయనాలను కలిగి ఉన్నట్టు శాస్త్రవేత్తలు చెప్తుండటం ఆందోళనకరం. ప్రజల సంక్షేమం, ఆరోగ్యం పట్ల ప్రభుత్వానికి శ్రద్ధ, చిత్తశుద్ధి ఉంటే కాలుష్యానికి కారణమవుతున్న డ్రైన్లు, పారిశ్రామిక రసాయనాలు, జీవ వ్యర్థాలు మూసీలో కలవకుండా కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంది. నాలుగు దశాబ్దాల నుంచి మూసీ ఒడ్డున నివసిస్తున్న నిరుపేద కుటుంబాలకు ప్రత్యామ్నాయ నివాసాలను ఏర్పాటు చేయవచ్చు. కానీ, రాష్ట్ర ప్రభుత్వం అలా చేయడం లేదు. మలక్‌పేట నుంచి హయత్‌నగర్ వరకు నిజాం కాలంలో గడ్డి పెంచుకోవటానికి గొల్లలకు ఇచ్చిన గడ్డి భూములను కబ్జా చేసి లేఔట్లుగా మార్చి రియల్ ఎస్టేట్ మాఫియా సొమ్ము చేసుకున్నది. పేద ప్రజల ఓట్ల కోసం 'మేమున్నాం.. మీకేం కాదు, ఇల్లు కట్టుకోండి' అంటూ రాజకీయ నాయకులు వారికి భరోసా ఇచ్చారు. దాంతో రెక్కలు ముక్కలు చేసుకొని సంపాదించిన సొమ్ముతో పాటు ఊర్లలో ఉన్న అరెకరం, ఎకరం అమ్ముకొని, అప్పోసొప్పో చేసి చాలా మంది నిరుపేదలు స్థలాలు కొని దశాబ్దాల క్రితం మూసీ ఒడ్డున ఇండ్లు కట్టుకున్నారు. ఇప్పుడు సుందరీకరణ పేరిట వారి గూడు చెదరగొట్టి, రెక్కలు విరగొట్టి, తరిమికొడితే వారి గుండె పగలదా? ప్రజా సంఘాల నిజనిర్ధారణ బృందానికి ఎదురైన కన్నీటి గాథలివి. మనిషి ఆశాజీవి. కొందరు ఉన్న 53, 83 గజాల స్థలంలోనే లక్షలు ఖర్చు చేసి 2, 3 అంతస్తులు కట్టుకున్నారు. ఇద్దరు ముగ్గురు అన్నదమ్ములు ఒక్క ఇంట్లోనే వేర్వేరు పోర్షన్లలో ఉంటున్నవాళ్లు కూడా ఉన్నారు. వాళ్లెవరూ తమ ఇళ్లను వదిలి పోవడానికి సిద్ధంగా లేరు. ఎలాంటి సంప్రదింపులు, ముందస్తు నోటీసులు లేకుండా, ప్రజాభిప్రాయం తెలుసుకోకుండా ఇండ్లను కూల్చడం నియంతృత్వం కాదా? 'మేం కూల్చితీరుతాం, మూసీ ప్రక్షాళన చేసి తీరుతా'మంటూ పాలకులు ప్రకటనలు చేయడం.. ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం కాదా? ఐదేండ్లు గ్యారంటీ లేని తమకే అంత అహంకారముంటే ప్రభుత్వాలను మార్చే శక్తి ఉన్న ప్రజలకి ఎంత ధైర్యం ఉండాలి? ప్రభుత్వాలు మారుతుంటాయి, ప్రజలు మాత్రమే శాశ్వతం. ప్రజల ఉసురుపోసుకున్న ప్రభుత్వాలకు పుట్టగతులు ఉండవన్న తెలివి పాలకవర్గాలకు ఉండాలి. అసలు మూసీ ప్రక్షాళన చేయాల్సిన తీరు ఇది కాదు. మూసీ సుందరీకరణకు ముందే తొలుత ప్రభుత్వం చేయాల్సిన పనులు తక్షణ కర్తవ్యాలు కొన్ని ఉన్నాయి. ఆర్‌బీ-ఎక్స్, ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్లు అంటూ మార్క్ చేసిన ఇళ్లకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఆయా బస్తీలు, కాలనీల్లో ముందుగా ప్రకటించాలి. ఇళ్లను కూల్చి, మూసీ ప్రక్షాళన చేసిన తర్వాత ఆ స్థలాలను ఏం చేస్తారన్న ప్రణాళిక, డీపీఆర్‌లను ప్రజల ముందుంచాలి. ఇది కదా ప్రభుత్వం మొదటగా చేయాల్సింది. మూసీ ఒడ్డున ఉన్న తాత్కాలిక నివాసాలు, పక్కా ఇండ్లు, పట్టాదారులు, కిరాయిదారులను వివిధ క్యాటగిరీలుగా విభజించి న్యాయబద్ధంగా, చట్టబద్ధంగా చర్యలు తీసుకోవాలి. నగరం నడిబొడ్డున సొంత ఇళ్లను కోల్పోతున్న బాధితులకు ఏ రకమైన న్యాయం చేయనున్నారు? వాళ్లకు అదే ప్రాంతంలో ఇంటి స్థలాలను కేటాయిస్తారా? లేదా కేటాయించని పక్షంలో ప్రభుత్వానికి ఉన్న అభ్యంతరాలు ఏమిటి? అన్నది స్పష్టం చేయాలి. చెరువులు, కుంటలను కబళించి వ్యాపార, విద్యా కేంద్రాలు, విల్లాలు నిర్మిస్తున్న బడాబాబుల కట్టడాలకు, పేదల ఇళ్లకు అసలు పోలికే లేదు. తమ దృష్టిలో అందరూ సమానమేనని ప్రభుత్వం చెప్తుండటం ఒక బూటకం. ఈ విషయం పాలకులతో పాటు ప్రజలకు కూడా బాగా తెలుసు. రాజ్యాంగబద్ధమైన నివాస హక్కు, జీవించే హక్కులకు భంగం కలగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్న విషయాన్ని ఈ సందర్భంగా పాలకులు గుర్తుంచుకోవాలి. 1946 డిసెంబర్ 3న భారత రాజ్యాంగ పరిషత్తులో లక్ష్యాల తీర్మానం ప్రవేశపెడుతూ దేశ ప్రజలందరికీ కూడు, గూడు, గుడ్డ అందించడమే రాజ్యాంగ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న విషయం విదితమే. అయితే, ఆ మాటలు నేటికీ అమలుకు, ఆచరణకు నోచుకోకపోవడం విచారకరం.

# పాల్కుర్కి ఎప్పటివాడు..?




తెలుగు సాహిత్య ఆకాశాన ఉజ్జలమణి పాల్కుర్కి సోమన. దీప్తిమంతమైన విశిష్ఠ వైవిధ్య కవిత్వాన్ని అందించిన మహాకవి. తల్లి శ్రీరమాదేవి, తండ్రి విష్ణురామ దేవుడు. తుముకూరు జిల్లా (కర్ణాటక రాష్ట్రం)లో హాల్కుర్కె, తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్ జిల్లాల్లో పాల్కుర్కి గ్రామాలున్నాయి. ఈతని సమాధి ఇక్కడ తెలంగాణలో ఉన్నది. సోమన ఉభయ భాషలలో రచనలు చేసినాడు. ఉభయ రాష్ట్ర వీర శైవులకు పూజ్యుడే. పాల్కుర్కి సోమనాథుడు ఏ కాలము వాడన్న విషయంలో భిన్నాభిప్రాయాలున్నాయి. ప్రధానంగా రెండు వాదాలున్నాయి. కాకతీయ వంశమున రుద్రుని కాలము వాడన్న భావనల నుంచి పుట్టినవి ఇవి. ఈ రాజవంశాన రుద్రులిద్దరున్నారు. గణపతిదేవ చక్రవర్తి పెదనాన్న మొదటి రుద్రుడు. రుద్రమదేవి మనుమడు రెండవ ప్రతాపరుద్రుడు. వీరి కాలములు 12వ శ.(1132-1198), 14వ శ.(1292-1326) కనుక ఈ ద్వైవిధ్యము ఏర్పడినది. ఈ విషయమున అనేకులైన పండితులు పలు విధాలుగా చెప్పినారు. సీపీ బ్రౌ న్, కిట్టేల్, కందుకూరి వంటివారు చెప్పిన కాలానికి కొంత భిన్నత్వాలున్నా వారు ఆధారాలు ఏమీ ఇవ్వలేదు. వేటూరి ప్రభాకరశాస్త్రి గారు బసవ పురాణ పీఠిక (1926)లో సోమన క్రీ.శ.1132-1198 అని, మల్లంపల్లి సోమశేఖర శర్మ ఒక వ్యాసంలో (1945) అంబదేవుని శాసనం ప్రకారం 1290-1320 అని, నేలటూరి వేంకటరమణయ్య 'పాల్కుర్కి ఎప్పటివాడు' అన్న గ్రంథం (1955)లో 1280-1340 అని, బండారు తమ్మయ్య తన బసవ పురాణ పీఠికలో (తొలి రుద్రునికాలంగా) 1160-1240 అని రాశారు. కొమర్రాజు వారు చేసిన మొదటి రుద్రుని కాలము వాడన్న నిర్ణయంలో కొంత హేతువున్నది. పాల్కుర్కి సోమనాథుని తెలుగు కవులు (బహుశా వీరశైవ కాఠిన్యత వల్ల) స్మరింపకున్నను, కన్నడ కవి సోమరాజు తన ఉద్భట కావ్యంలో స్మరించినాడు. 'వృషభ స్తవామర మహీజారామనం సోమనం' (అనగా వృషభ శతకం రాసిన సోమనను) అని పేర్కొన్నాడు. ఈతను తన గ్రంథం శా.శ.1144లో రాసినానని చెప్పుకొన్నాడు. ఇది క్రీ.శ.1222. అంటే ఈ కావ్య నిర్మాణానికి ముందే సోమన ప్రసిద్ధుడై ఉన్నాడనేది నిర్వివాదాంశం. ఇది కాల నిర్ణయానికి ప్రధాన సాక్ష్యం. పండితారాధ్యుడికి (1110-1190) సమకాలికుడైన బెలిదేవి వేమ (1120-1190). (పండితుని సందర్శించిన సమకాలికుడు)నకు కుమారుడు (1140-1200) 20 సంవత్సరాలకు జన్మించినచో. మనుమడు(1160-1220) తర్వాత 20 సంవత్సరాలకు మూడో తరం) వాడగును. ఇతని శిష్యుడు పాల్కుర్కి (3 తరాలు) (గురువునకు పుత్ర సమానం అంటే మరో తరంగా శిష్యుడు) వేమన మనుమడు ఇవటూరి సోమనాథయ్య పాల్కుర్కి సోమనకు గురువు. అనగా సోమునికి పండితారాధ్యుడు, (తరమునకు 20 సంవత్సరాలు %శ% మూడు తరములు) 60 ఏండ్ల ముందువాడు. పండితారాధ్యుని కాలము (మృతి 1170) క్రీ.శ.1100-70 ప్రాంతం కనుక పాల్కుర్కి (1170) పండితారాధ్యుని కాలము అగుటకు అవకాశం ఉన్నది. బండారు తమ్మయ్య, నిడుదవోలు, వంగూరి సుబ్బారావు, వేటూరి వంటివారు దీన్ని తమ పీఠికల్లో బలపరిచినారు. చిలుకూరి నారాయణరావు పండితారాధ్య పీఠికలో సోమన రెండవ రుద్రుని కాలము వాడని వాదము చేసినాడు. మల్లంపల్లి సోమశేఖర శర్మ గారు మాత్రం (పై నలుగురిని వ్యతిరేకించి) అతనిని ద్వితీయ రుద్రుని కాలమువానిగా నిర్ణయించినాడు. అతడిచ్చిన ఆధారాలలో ఒకటి పిడుపర్తి సోమనాథుని బసవపురాణ కథనాలు. రెండవది నీలగంగవర శాసనం.

**పండితారాధ్యుడు క్రీ.శ.1169-70లో**
**శివైక్యం చెందినప్పుడు ఆ పీఠమును అతని శిష్యుడు దోనయ్య కుమారుడు కేదారయ్య ఎక్కినాడు. ఇతని కుమారులు నలుగురు.**
**1) మనుమ పండితుడు, 2)భీమనయ్య పండితుడు, 3) మహదేవయ్య,**
**4) చెన్నవిభుడు. వీరు నలుగురు.**

'తదీయ కేదార దీశికు గీత చరితు గాదిలి సుత చతుష్కము' అని తమ సంతానాలతో లోకాలను పునీతం చేస్తున్నారని పాల్కుర్కి చెప్పినాడు. ఇక్కడ పరిశీలించగా 'మనుమ' శబ్దం పౌత్రుడని గాక వ్యక్తి పేరుగా తోస్తోంది. ఇది పేరుగా గలవారు (నెల్లూరి 'మనుమ' సిద్ధి మొదలగువారు) తెలుగునాట ఉన్నారు. అలాగే ముదిగొండ వీరభద్రుని (నూతన కవి సూరన గురువు) వంశంలో 'మనుమ' ఆరాధ్యుడు ఉన్నాడు. కనుక మూడవ తరం అనడం కూడా సమంజసమే. శ్రీశైలానికి ఎక్కలేని మల్లికార్జున పండితుడు (క్రీ.శ.1120-1190) వృద్ధుడిగా 80 సంవత్సరాల వయస్సు గలవానిగా భావిస్తే అతని శిష్యుడు సమకాలికుడు అనంతర పీఠాధిపతి ఐన దోనయ్య (1150-1230) కేదారయ్య (1150-1230) (దోనయ్య కుమారుడు, పండితారాధ్యుల పీఠం ఎక్కినవాడు) మనుమ శిష్యుడు పాల్కుర్కి సోమన. గణపతి దేవ చక్రవర్తి 'పండితారాధ్యులు కొడుకులకు' (పేరు పేర్కొనకుండా) గ్రామ దానము చేసిన గణపతి దేవుని అమాత్యుడు మల్లన వేయించిన ధర్మసాగరం (వరంగల్ జిల్లా) శాసనం లభిస్తోంది. శాసనకాలం దాంట్లో లేకున్నా నెల్లూరి విజయం (క్రీ.శ.1248 తరువాతది) శాసనం ఉంది. కేదారయ్యకు (1198-1262) బహుశా ఈ దానము చేసినాడు. బహువచనం గౌరవవాచకం. కనుక పాల్కుర్కి సోమనాథుడు అనేక తరముల తర్వాతివాడు కాక చాలా దగ్గరగా రెండు తరముల తర్వాతి వాడే అగును. అనగా సోమన 12వ శతాబ్దం వాడే అగుచున్నాడు. మొదటి రుద్రుని కాలమున జన్మించి గణపతి దేవుని కాలములో శివైక్యం చెందినాడనవచ్చు.


# అణచివేతపై మేధావుల మౌనం




పోయిన డిసెంబర్‌లో తెలంగాణకు కాంగ్రెస్ రూపంలో గ్రహణం పట్టింది. అయితే, దానికంటే ఒకటి రెండేండ్లకు ముందే తెలంగాణ మేధావులు అనబడేవారు కేసీఆర్ పాలన మీద ఉన్నవీ, లేనివీ ప్రచారం చేయడం మొదలైంది. 'వారికి అధికారం ఇచ్చి, మన మీద అంధకారపు నీడలు పరిచే అవకాశం ఇవ్వడానికి బాధ్యు లం మనమే కదా. మన చేతల ద్వారా, చేతల లేమి ద్వారా కూడా!'.. రాష్ట్ర పరిస్థితి గురించి చర్చ సందర్భంగా ఓ ఢిల్లీ జర్నలిస్టు అన్న మాటలివి. కేసీఆర్ అపాయింట్‌మెంట్ ఇవ్వలేదనో, పదవులు ఇవ్వలేదనో, ఇంకా ఏవేవో కారణాలతో ఆయన మీద కోపం పెంచుకొని పచ్చగా కళకళలాడుతున్న తెలంగాణపై కాయతొలిచే పురుగుల్లా ఆ మధ్య మేధావి వర్గం విరుచుకుపడ్డది. కాబట్టే, ఈ రోజు వారు రేవంత్ ప్రభుత్వపు అరాచకాలను మౌనంగా భరిస్తున్నరు, పదవుల ఆశకో, బెదిరింపుల భయానికో! నిజానికి వీరిలో ఎందరికో రేవంత్ వ్యక్తిత్వం వశపడుతలేదు. అట్లా అని నోరు తెరిచే పరిస్థితి లేదు. ఎందుకంటే, అవతల ఉన్నది బోళాశంకర చంద్రశేఖర్‌రావు కాదు, తేడా వస్తే అంతుచూసే రేవంత్‌రెడ్డి. ఎవరైనా ఊహించారా ఇంత పతనం? కోదండరాం అనుకున్నారా హైదరాబాద్‌కు కర్ఫ్యూ రోజులు రాబోతాయని? హరగోపాల్ సంతోషించే విషయమా హక్కులు అడుగుతున్న పోలీసులను శాశ్వతంగా ఉద్యోగాల నుంచి తొలగిస్తారని? ఆకునూరి మురళి శాంతిస్తారా ట్యాంక్‌బండ్‌పైన ఉన్న అంబేద్కర్ విగ్రహానికి అడ్డుగోడ కట్టడాన్ని చూసి? పది నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం సర్వభ్రష్టత చెందింది. పదేండ్ల కేసీఆర్ పాలన ప్రతిరోజూ గుర్తుకువస్తున్నది జనానికి. ఇది బీఆర్‌ఎస్‌కు కరెక్షన్ కాలం అయితే, కాంగ్రెస్‌కు పోయే కాలం! ఎంత గొప్ప నాయకులైనా, ప్రభుత్వాలైనా ప్రజాగ్రహానికి గురవుతాయి. అయితే అందుకు ఐదేండ్లో, పదేండ్లో పడుతుంది. కానీ, నవమాసాలు కూడా నిండకుండానే కాంగ్రెస్ భ్రష్టుపట్టడానికి ఏకైక కారణం రేవంత్‌రెడ్డి. రెండో ఏకైక కారణం రాహుల్‌గాంధీ! 'తెలంగాణ లోగో మార్చడం పిచ్చి ఆలోచన' అని ఆంధ్రజ్యోతి రాధాకృష్ణే అన్నాడే? మరి రేవంత్‌కు అర్థం కాదా? ఆయనను సహిస్తున్న రాహుల్ గ్రహించలేడా? తన అసమర్థ పాలన, అమానవీయ స్పందన వల్ల ఎంత ప్రజాగ్రహం మూటగట్టుకున్నడో రేవంత్ ఇంటి దగ్గర పెంచిన సెక్యూరిటీయే తార్కాణం! సీఎం గురించి వాట్సాప్ వీడియోలలో బాధిత మహిళలు మాట్లాడుతున్న భాష ఇక్కడ రాయలేం కానీ, వారిది ధర్మాగ్రహం. కాసులు, కేసులకు అలవాటు పడి రాష్ట్రంలో జనాల గోడు పట్టించుకునే మూడ్‌లో లేడు రాహుల్‌గాంధీ! మహారాష్ట్ర, జార?ండ్ ఎన్నికల కోసం మూసీ జనాన్ని ముంచో, అదానీని ప్రాధేయపడో డబ్బులు తెమ్మన్న రాహుల్ ఏ మొహం పెట్టుకొని నిలదీయగలడు? ఒకవైపు కాంగ్రెస్ అధిష్ఠానానికి కప్పం కడుతూ, మరోవైపు బీజేపీ అధిష్ఠానంతో టచ్‌లో ఉన్నడు రేవంత్. రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రుల ప్రవర్తన ఇదే చెప్తున్నది. హైడ్రా అంశంలో, కొండా సురేఖ విషయంలో ప్రభుత్వంపై కోర్టులు సహా జన బాహుళ్యం దుమ్మెత్తి పోసినా రేవంత్ పట్టించుకోవడం లేదు సరికదా, ఎవరు అడ్డొచ్చినా తాను మారనంటూ పబ్లిక్‌గానే చెప్తున్నడు. విదేశాల్లోనూ, దేశంలోనూ ఫేక్ కంపెనీలు, మోసపు చరిత్ర ఉన్న కంపెనీలకు రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టులు ఇవ్వజూపుతున్నాబీ రాష్ట్ర బీజేపీ నాయకులు అడపాదడపా విమర్శలకు పరిమితం అవుతున్నరు తప్ప, ఒక్కదానిపై విచారణ కోరడం లేదు, హెచ్చరికా లేదు. మోదీ అనుగ్రహం రేవంత్‌కు పుష్కలంగా ఉన్నదని ఢిల్లీ వర్గాలు బల్లగుద్ది చెప్తున్నయి. 'కాంగ్రెస్ అంటే నాకెందుకో ఓ మూల కొంత గౌరవం ఉండేది. ఎంత కాదనుకున్నా, చాలా అసంతృప్తి ఉన్నా, కొంత లౌకికవాదం, కొంత సోషలిజం దాంట్లో ఇంకా మిగిలి ఉన్నాయని. కానీ, ఇప్పుడు తెలంగాణ కాంగ్రెస్ నాయకులు, పార్టీ, నేతలు, ప్రభుత్వాన్ని చూస్తుంటే అయ్యో ఇది కాదే నా ఆలోచనలో ఉన్న కాంగ్రెస్ అనిపిస్తున్నది. ప్రభుత్వ నిర్వహణ పరంగా బీఆర్‌ఎస్ చేసిన ప్రత్యేకమైన, తీవ్రమైన తప్పిదాలు కనబడలేదు. కొత్త సెక్రటేరియట్, అంబేద్కర్ విగ్రహం, రైతుబంధు ఇలా దాదాపు అన్ని వర్గాలను సంతోషపరిచినట్టే కనబడింది. పేదల పార్టీ అనుకున్న కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటిదాకా తన ఇమేజ్‌కు తగ్గ ఒక్క పనీ చేయలేదు. సరికదా పూర్తిగా వ్యతిరేకంగా ప్రవర్తించడం చాలా ఆశ్చర్యకరంగా ఉన్నది. ముఖ్యంగా హైడ్రా పేరుతో అది పేద, మధ్యతరగతి ప్రజల జీవితాలతో ఆడుకుంటున్న తీరు, సినీ నటి వ్యవహారంలో ప్రవర్తించిన తీరు చూస్తుంటే అసలు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇప్పుడు అధికారంలో ఉన్నది కాంగ్రెస్సేనా అనే అనుమానం వస్తున్నది.' అన్నరు సెంటర్ ఫర్ సోషల్ డైలాగ్ డైరెక్టర్ డాక్టర్ అవధానం రఘు కుమార్ అనే న్యాయవాది. అసలు తెలంగాణలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వం కాదు, టీడీపీ బీ టీం, లేదా బీజేపీ బీ టీం అని ఆయనను ఊరడిస్తున్నరు మిత్రులు! అంతిమంగా చెప్పేదేమంటే రేవంత్‌రెడ్డి రాబోయే రోజుల్లో మరిన్ని తప్పులు, మరింత విధ్వంసం, ఇంకింత అరాచకం చేస్తడు. కేటీఆర్, హరీశ్‌లే కాదుబీ ఎవరు తనను నిలదీసినా తట్టుకోలేడు. ఎంతటి దుర్మార్గానికైనా తెగబడతడు. అది సత్యం!

# మేధావులు ఇంత దివాంధులా?

దివాంధులైన మేధావులని అంటున్నప్పుడు వారెవరైనదీ ప్రత్యేకంగా పేర్లు రాయనక్కరలేదు. వారి పేర్లు తెలంగాణ ప్రజలకు ఇప్పటికే తెలిసిపోయాయి. నల్లనివాడు కమల నయనంబులవాడు అన్నట్లుగానన్నమాట. ఇప్పుడు సూటిగా విషయంలోకి వద్దాం. ప్రపంచ ప్రసిద్ధమైన జర్నల్ 'ఎకనమిక్ అండ్ పొలిటికల్ వీక్లీ' (ఈపీడబ్ల్యూ) ఇటీవల దేశంలోని వివిధ రాష్ట్రాల ఆర్థిక పరిస్థితులపై, అభివృద్ధిపై ఒక పరిశోధనా కథనాన్ని ప్రచురించింది. దానిని ఈ మేధావులు తప్పక చూసే ఉంటారు. అది వారికి ఆరాధనీయమైన జర్నల్ గనుక చూడకపోయే అవకాశమే లేదు. అందులో తమ వ్యాసాలు వస్తే ఎంతో గొప్ప అని వారు తహతహలాడుతుంటారు కూడా. అటువంటి జర్నల్‌లో, కేసీఆర్ నాయకత్వాన తెలంగాణ అభివృద్ధి గురించి ఏమని రాశారు? వీరు ఆ ప్రభుత్వంపై కక్ష గట్టి, నిరంతరం దుమ్మెత్తి పోసినట్టుగానా, లేక అందుకు భిన్నంగానా? బీఆర్‌ఎస్ పాలనలో తప్పులు ఎన్నలేమని కాదు. మేధావులు మంచి చెడులు రెండింటినీ మాట్లాడాలి. వారి దృష్టి సమాజ శ్రేయస్సు, తెలంగాణ అభివృద్ధి కావాలి గనుక. కానీ, పదేండ్లలో ఎన్నడూ, ఏ విషయంలోనూ వారట్లా వ్యవహరించలేదు. బీఆర్‌ఎస్‌పై,కేసీఆర్‌పై కక్షగట్టి దివాంధులుగా మారారు. వాస్తవానికి అప్పటి ప్రభుత్వపు అభివృద్ధి విజయాలు, ఆర్థిక విజయాలు, సంక్షేమ విజయాల గురించి ప్రభుత్వం స్వయంగా చెప్పుకున్న వాటిని స్వోత్కర్ష అంటూ తోసిపుచ్చజూసినా, తరచుగా ఎన్నెన్నో కేంద్ర ప్రభుత్వ శాఖలు, సంస్థలు, స్వతంత్ర సంస్థలు, ఈ దివాంధ మేధావులే మెచ్చే జాతీయస్థాయి నిపుణులు, మరొక వైపు అంతర్జాతీయ సంస్థలు, దేశీయ, అంతర్దేశీయ పారిశ్రామిక సంస్థలు గుర్తిస్తూనే ఉండటం తెలియనిది కాదు. కండ్లు తెరిచి ఓపెన్ మైండ్‌తో ఉంటే ఇక్కడి మేధావులు కూడా చూడగలదే. దేశంలోని వెనుకబడిన ప్రాంతాలలో ఒకటిగా పేరుబడిన తెలంగాణ ప్రాంతం, ఉమ్మడి రాష్ట్రపు ఘనమైన పరిపాలనకు దూరమైతే ఏమైపోగలదోనని ఘనత వహించిన ఆర్థిక శాస్త్రవేత్త అయిన అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్‌తో సహా తెలంగాణ 'శ్రేయోభిలాషులు' పలువురు చింతాక్రాంతులు కావటం తెలిసిందే. ఉమ్మడి పాలక మహాశయులైతే గుడ్లురుముతూ ఎన్నెన్నో భయాలు పెట్టారు. ఆ తరహా మాటలను, ప్రచారాలను జాతీయంగా, అంతర్జాతీయంగా ఎందరో నమ్మారు కూడా. కానీ, ఆచరణలో అందుకు పూర్తి విరుద్ధంగా జరుగుతుండటం, వివిధ రంగాలలో అభివృద్ధి అంతా కండ్ల ఎదుటనే కనిపిస్తుండటంతో అదే మన్మోహన్‌సింగ్‌తో సహా అందరూ నిరుత్తరులు కావటమో, ప్రశంసించటమో చూశాము. ఆయా గణాంకాలు, గ్రాఫ్‌లు ఉమ్మడి రాష్ట్ర కాలంతో, దేశంలోని ఇతర రాష్ట్రాలతో, 2000వ సంవత్సరంలో కొత్తగా ఏర్పడిన రాష్ట్రాలతో పోలికలూ అందుకు భిన్నంగా మాట్లాడలేని పరిస్థితిని సృష్టించాయి. అయితే ఇదంతా కండ్లూ, చెవులూ తెరుచుకొని ఉండిన ఇతరుల మాట. గమనార్హమైన విషయమేమంటే, ఆ ఇతరులలో తెలంగాణను నానా విధాలుగా శపించిన సీమాంధ్ర పాలకవర్గాలు, మేధావి వర్గాలు, కమ్యూనిస్టు కామ్రేడ్ మహాశయులు సైతం ఉన్నారు. వారు ఒకవేళ పైకి మాట్లాడకున్నా మనసులో గుర్తించారు. ఆ ప్రాంతపు సామాన్య ప్రజల సంగతి వేరు. వారు తెలంగాణ విడిపోతే ఎట్లా అని రకరకాల భయాలు పెట్టుకున్నారు గానీ ఈ ప్రాంతాన్ని ద్వేషించటం గాని, దీనిని కబళించటం ఎట్లాగా అని కుయుక్తులు పన్నటం గాని చేయలేదు. తెలంగాణ తాము ఊహించనిరీతిలో అభివృద్ధి చెందుతుండటం చూసి మెచ్చుకున్నారు, సంతోషించారు. తాము తెలంగాణకు వచ్చివేయాలని, లేదా తమ రాష్ట్రం కూడా తెలంగాణ వలె అభివృద్ధి చెందాలని ఆలోచనలు చేశారు. ఊరంతా ఒక దారైతే ఉలిపి కట్టెది మరో దారి అన్నట్లు వికారమైన రీతిలో ప్రవర్తించింది ఎవరు? సమాధానం తిరిగి అదే. ఇప్పుడు ఈపీడబ్ల్యూ వ్యాసానికి ఈ మేధావి బృందాల స్పందన ఏమిటో తెలియదు. అక్టోబర్ 19వ తేదీతో వెలువడిన ఆ వ్యాస రచయితలు గోవింద్ భట్టాచార్జీ, మేఘనా అగర్వాల్ తక్కువ స్థాయి వారేమీ కాదు. భట్టాచార్జీ కాగ్ మాజీ డైరెక్టర్ జనరల్. ప్రస్తుతం ఫరీదాబాద్‌లోని అరుణ్‌జైట్లీ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్‌లో పనిచేస్తున్నారు. మేఘనా అగర్వాల్ కూడా అక్కడే. కనుక వారినెవరూ బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి అనుకూలంగా కావాలని రాశారనలేరు. పైగా వారి రచన అన్ని రాష్ట్రాల గురించిన విశ్లేషణ. అందులో భాగంగా తెలంగాణ విశేషాలు తేటతెల్లమయ్యాయి. ఆ విశేషాలు ఏమిటో ముందు క్లుప్తంగా చూద్దాము. ఆ వ్యాసం శీర్షిక 'ఏన్ ఇండెక్స్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్‌బై ఇండియన్ స్టేట్స్'. అందులో పేర్కొన్న దాని ప్రకారం, రుణ నిర్వహణలో దేశంలో ఒడిశాది మొదటిస్థానం కాగా, తెలంగాణ రెండవ స్థానంలో నిలిచింది. వనరుల నిర్వహణలో గోవా, తెలంగాణలవి మొదటి రెండు స్థానాలు. తెలంగాణది వ్యయ నిర్వహణ సూచీలో 13వ స్థానం, సబ్సిడీల కోసం వ్యయంలో 5 కాగా, ఓవరాల్ ర్యాంక్ 9. ఈ విశ్లేషణ కోసం దేశంలోని 28 రాష్ట్రాలను 18 జనరల్ రాష్ట్రాలుగా, 10 ప్రత్యేక కేటగిరీ రాష్ట్రాలుగా వర్గీకరించారు. జనరల్ రాష్ట్రాలలో మహారాష్ట్ర, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, గుజరాత్, తమిళనాడు, రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్, కేరళ, హర్యానా, పశ్చిమబెంగాల్, పంజాబ్, మధ్యప్రదేశ్, బీహార్ వంటివాటిని మించిపోయి తెలంగాణ ఈ ర్యాంకులను సాధించింది. నిజానికి బీఆర్‌ఎస్ పాలనలో తెలంగాణ కొత్త రాష్ట్రం అయినప్పటికీ ఈ విధంగా ఆర్థిక పరిపుష్ఠిని పొందినట్లు ఈపీడబ్ల్యూ వ్యాసానికి ముందుకాలంలోనూ కాగ్‌తో పాటు రిజర్వ్ బ్యాంక్, ప్రధానమంత్రి ఆర్థిక సలహామండలి పేర్కొన్నాయి. అదంతా ఆయా సమయాలలో వార్తలలో వెలువడినటువంటిదే. అయినప్పటికీ అప్పులు అప్పులంటూ, అభివృద్ధి శూన్యమంటూ 365 రోజులూ కాంగ్రెస్, బీజేపీ, కమ్యూనిస్టులు ప్రచారాలు చేయటం షరామాములు రాజకీయమని అర్థం చేసుకోవచ్చు. కానీ, మేధావులనబడే వారు కూడా అదే పని చేయటాన్ని ఎట్లా పరిగణించాలి? బీఆర్‌ఎస్ పాలనలో తప్పులు ఎన్నలేమని కాదు. మేధావులు మంచి చెడులు రెండింటినీ మాట్లాడాలి. వారి దృష్టి సమాజ శ్రేయస్సు, తెలంగాణ అభివృద్ధి కావాలి గనుక. కానీ, పదేండ్లలో ఎన్నడూ, ఏ విషయంలోనూ వారట్లా వ్యవహరించలేదు. బీఆర్‌ఎస్‌పై, కేసీఆర్‌పై కక్షగట్టి దివాంధులుగా మారారు. అప్పటి పాలనలో ఒక్కటంటే ఒక్క మంచి అయినా వారికి కనిపించలేదు. రాత్రింబవళ్లు చెడు-చెడు అన్నదే వారి ప్రచారమైపోయింది. చివరికి గత ఎన్నికలలో కాంగ్రెస్ ప్రచార రథాలకు జెండాలూపే స్థాయికి పతనమయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు అనేక దశాబ్దాల పాటు తెలంగాణను ఎట్లా దోపిడీ చేశాయో, ఎట్లా సీమాంధ్ర ధనిక వర్గాలకు తాకట్టు పెట్టాయో, తెలంగాణ ప్రజల వివిధ ఉద్యమాలను ఏ విధంగా అణచివేశాయో, నక్సలైట్ల పేరిట వేలాది మంది యువతీ యువకులను, ఇతర తరగతుల ప్రజలను ఎట్లా కాల్చి చంపాయో అన్నీ మరిచిపోయి మరీ జెండాలు ఊపారు. సీమాంధ్ర ధనిక, పాలకవర్గాల మోచేతి నీళ్లను దశాబ్దాల పాటు తాగి తెలంగాణను దగా చేసిన వారికి బానిసకొక బానిస అన్నట్లు మారారు. తిరిగి ఇప్పుడు చేస్తున్నదేమిటి? కాంగ్రెస్ పాలనలో కండ్ల ఎదుట ఇన్నిన్ని వైఫల్యాలు, అన్యాయాలు, అణచివేతలు జరుగుతున్నా కిక్కురుమనరు. ఎక్కడైనా ప్రశ్నలు ఎదురైతే నేల చూపులు చూస్తారు. నూటొక్క సాకులు వెతుకుతారు. ఈ విధమైన నిన్నటి ప్రవర్తనను, ప్రస్తుత ప్రవర్తనను గమనించినపుడు, వీరిని ఈ రెండు ధోరణులలోనూ ఏవో స్వప్రయోజనాలు ఆశించినవారని ఎందుకు భావించకూడదు? దివాంధులని ఎందుకు పిలవరాదు? ఒకవిధంగా అది కూడా సరికాదు. ఎందుకంటే, గుడ్లగూబలకు దివాంధత్వం ప్రకృతిలో సహజమైన రీతిలో కలిగినటువంటిది. కానీ ఈ మేధావులు దివాంధత్వం వారు స్వప్రయోజనాలతో పాటు, మనకు తెలియని మరేవో కారణాలతో కావాలని తెచ్చి పెట్టుకున్నటువంటిది. అది ప్రస్తుతం చాలా స్పష్టంగా కనిపిస్తున్నది. కాంగ్రెస్ ప్రభుత్వ హామీల అమలు వైఫల్యంలో, సమస్యల పరిష్కార వైఫల్యంలో, వివిధ వర్గాల ప్రజల నిరసనల అణచివేతలో, నిరంతరం అబద్ధాలూ బుకాయింపులతో విషయాలను దాటవేయటంలో కనిపిస్తున్నది. అయినప్పటికీ దివాంధ మేధావులు తమ గాఢ నిద్రలను నటిస్తూనే ఉన్నారు. ఒక కమ్యూనిస్టు పార్టీ తమకు భిక్షగా లభించిన ఒక్క సీటుతో ఇంకా పరవశిస్తూనే ఉన్నది. మరొక కమ్యూనిస్టు పార్టీ అర్ధమనస్కపు కలవరింతలలో ఉన్నది. చివరగా మరొకసారి ఈ మేధావి మహాశయుల గురించి చెప్పుకోవాలంటే, వారు తాము నివసించే నగరాలలో గాని, గ్రామాలలో గాని ప్రజలను కలవక, ఓపెన్‌మైండ్‌తో మాట్లాడక, ఉష్ట్ర పక్షి జీవితాలలో ఆనందం పొందుతున్నారు.





## తెలంగాణకు మూడురోజులు వర్ష సూచన

తెలంగాణలో రాగల మూడురోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర, కోస్తా ప్రాంతంలో ఉన్న దక్షిణ ఛత్తీస్‌గఢ్, ఒడిశా ప్రాంత్రంలో సగటు సముద్రమట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతూ.. ఎత్తుకు వెళ్లేకొలది దక్షిణ దిశగా వంగి ఉందని పేర్కొంది. బుధవారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో వానలు పడే సూచనలున్నాయని చెప్పింది. నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వానలు పడే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. అలాగే, శు క్రవారం వరకు రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలుపడే అవకాశాలున్నాయని వివరించింది.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranam.com